ప్రజాశక్తి

బుధవారం 26 జూన్ 2024 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



డిప్యూటీ లేబర్ కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న యూనియన్ నేతలు పిల్లి నరసింహారావు తదితరులు

కార్మిక శాఖాధికారికి సామూహిక రాయబారం

నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పనిచేయించాలని డిమాండ్

ప్రజాశక్తి - విజయవాడ : భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పనిచేయించాలని, 2019 నుండి నిలుపుదల చేసిన పథకాలకు వెంటనే క్లెయిమ్‌లు విడుదల చేయాలని, ప్రభుత్వం వాడుకున్న సంక్షేమబోర్డు నిధులను తిరిగి జమ చేయాలని కోరుతూ మంగళవారం విజయవాడలోని డిప్యూటీ కమీషనర్ ఆఫ్ లేబర్ (డిసిఎల్)కు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఎన్‌టిఆర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్మిక ప్రతినిధులు సామూహిక రాయబారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక శాఖ కార్యాలయం వద్ద వందలాది కార్మికులు ఆందోళన చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి నరసింహారావు మాట్లాడుతూ 2007 నుండి (మిగతా 2లో)



సక్రమంగా మంచినీరు సరఫరా చేయాలని వార్త 4లో

ఖాళీ బిందెలతో మహిళల ధర్నా

పడకేసిన మంచినీటి పథకాలు

- పంచాయతీల్లో నిండుకున్న ఖజానా
- జలజీవన్ మిషన్‌కు నిధుల గ్రహణం
- నేటికీ 69 శాతమే పనులు
- ఇంకా రూ.25 కోట్ల బిల్లులు పెండింగ్



ఎన్‌టిఆర్ జిల్లా వత్సవాయి మండలం మక్కపేట గ్రామంలో డ్రైనేజీలోనే ఉన్న మంచినీటి పైప్‌లైన్

ప్రజాశక్తి - విజయవాడ, జగ్గయ్యపేట : గ్రామీణ మంచినీటి సరఫరా (ఆర్‌డబ్ల్యుఎస్) వ్యవస్థను ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు పూర్తిగా విస్మరించిన ఫలితంగానే ఎన్‌టిఆర్ జిల్లాలోని పలు మండలాల పరిధిలోని ప్రజలు అతిసార బారిన పడుతున్నారు. కలుషిత నీరు తాగిన పలువురు మృత్యువాత పడుతున్నారు. వందలాది మంది ఆస్పత్రుల పాలవుతున్నారు. జగ్గయ్యపేట, వత్సవాయి మండలాల పరిధిలో అధికారికంగా ఇప్పటికే ఇద్దరు మృత్యువాత పడగా, మరికొందరు ఆందోళనకర పరిస్థితుల్లో ఉన్నారు. అనధికారికంగా ఐదుగురు మరణించారు. 90 మందికిపైగా చికిత్స పొందారు. అయితే ప్రజలు వ్యాధుల బారిన పడి జరగాల్సిన నష్టం జరిగిన తర్వాత అధికారులు, ప్రజాప్రతినిధులు హడావుడి కార్యక్రమాలతో సరిపుచ్చుకోవడం తప్ప ఈ ఘటనకు దారితీసిన పరిస్థితులకు మూలాలు ఏమిటీ, వాటి నివారణకు తీసుకోవాల్సిన సమగ్ర చర్యలు ఏమిటి అనే దానిపై ఇప్పటికీ సరైన ప్రణాళిక లేకుండా పోయింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మొత్తం మంచినీటి పథకాలు దెబ్బతినడం కూడా ఒక కారణంగా చెబుతున్నారు. మంచినీటి సరఫరా వ్యవస్థ మెరుగుదలకు, బ్లీచింగ్, క్లోరినేషన్ ప్రక్రియ, ఓవర్‌హెడ్ ట్యాంక్‌ల క్లీనింగ్ తదితరాలకు సరైన యంత్రాంగంగానీ, పర్యవేక్షణగానీ లేదు. ఇందుకు నిధులు కూడా సమకూర్చడంలేదు. స్థానిక సంస్థల్లో నిండుకున్న ఖజానాతో వాటర్ సప్లై విభాగానికి నిధులు మంజూరుకావడంలేదు. దీంతో ప్రజలకు మురుగునీరే గతి అన్నట్లుగా పరిస్థితి తయారైంది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం గత మూడేళ్ల క్రితం ప్రవేశపెట్టిన జలజీవన్ మిషన్ (జెజెఎం) పనులు నిధుల కొరతతో ముందుకు సాగడం లేదు. ఇప్పటి వరకు ఎన్‌టిఆర్ జిల్లా పరిధిలో రూ.40 కోట్ల వరకు పనులు జరిగాయి. అయితే వీటికి సంబంధించి ఇంకా రూ.25 కోట్ల వరకు నిధులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిసింది. దీంతో సదరు కాంట్రాక్టర్లు కూడా పనులు చేయలేక, వదిలేసి వెళ్తున్నట్లు సమాచారం. జిల్లాలో 69 శాతం పనులు జరిగినా కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదు. జగ్గయ్యపేట మండలంలో ఈ పథకం కింద అతి తక్కువగా 10 శాతంలోపే పనులు జరిగాయి. వాటికి సంబంధించిన బిల్లులు కూడా ఇంకా జమకాలేదు. మండలంలో 14 గ్రామాలకుగాను 9 గ్రామాల్లో మంచినీటి కలుషితం కారణంగా అతిసార విజృంభించింది. మంచినీటి చెరువులు, కుంటలు, బావులు తదితర వాటి నుంచి క్లోరినేషన్ (శుద్ధి) చేయకుండా, నీటిలో బ్లీచింగ్ వాడకుండా మట్టి, దుర్వాసనతో కూడిన నీటిని ఓవర్‌హెడ్ ట్యాంక్‌ల ద్వారా ప్రజలకు సరఫరా జరిగినట్లు చెబుతున్నారు. శిథిలావస్థకు చేరిన మంచినీటి పైప్‌లైన్లకుతోడు అవి డ్రైన్లలో గుండా వెళుతుండడం వల్ల లీకుల్లో మురుగునీరు చేరుతోందంటున్నారు. ఈనేపథ్యంలో ప్రజలకు శుద్ధి చేసిన మంచినీటిని (మిగతా 2లో)

కొత్తగా 13 అతిసార కేసులు నమోదు

జగ్గయ్యపేట పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో మంగళవారం కొత్తగా 13 అతిసార కేసులు నమోదయ్యాయి. జగ్గయ్యపేట నియోజకవర్గంలోని దేశపాలెంనకు చెందిన వడ్డంపుడి లక్ష్మి, షేర్ మమ్మద్ పేటకు చెందిన కుంభ గోపి, కొజ్జా స్వరాజ్యం, కె.మంగా, జగ్గయ్యపేటకు చెందిన బాణావత్ చరణ్, పొన్నవల్లి దుర్గా భవానీ, బాలిన దేవిశ్రీ, ఎలగందుల యశ్వంత్, సిద్ధాపురపు వెంకట్ రెడ్డి, షేక్ ఖాజాబీ, మంగోల్లుకు చెందిన షేక్ వసీనుద్దీన్, గజ్జల కోటేశ్వరరావు, తెలంగాణ రాష్ట్రం ముదిగొండ మండలం బాణాపురానికి చెందిన అఖిల్ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మక్కపేట, షేర్ మహమ్మద్ పేట, చిల్లకల్లుల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాల్లో సిబ్బంది 24 గంటలు సేవలందిస్తున్నారు. ఇప్పటికి జగ్గయ్యపేట పట్టణంలోని 16 ప్రాంతాల్లో 39 కేసులు, జగ్గయ్యపేట మండలంలోని 8 గ్రామాల్లో 31 కేసులు నమోదయ్యాయి. షేర్ మహ్మద్‌పేటలో 12, చిల్లకల్లులో 10, బూదవాడలో 3, గంగ్రాయిలో 2, అన్నవరం, ముక్త్యాల, రావిరాల, వేదాద్రిలో ఒక్కో కేసు చొప్పున నమోదయ్యాయి.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు డ్రైవర్లు దుర్మరణం



డ్రైవర్‌ను ఆస్పత్రికి తరలిస్తున్న పోలీసులు, అంబులెన్స్ సిబ్బంది

ప్రజాశక్తి - ఉంగుటూరు : వాహనం టైరు మార్చే క్రమంలో ఓ డ్రైవర్‌కు మరో డ్రైవర్ సాయం చేసుకుంటున్న సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదం వారిద్దరినీ బలితీసుకుంది. ఈ సంఘటన శనివారం తెల్లవారుజామున కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం ఆత్కూరులో చోటుచేసుకుంది. తెల్లవారుజామున మూడు గంటలకు ఆత్కూరు జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు డ్రైవర్లు మృత్యువాతపడ్డారు. సేకరించిన సమాచారం ప్రకారం... విజయవాడ వైపు నుండి ఏలూరు వైపు టమాటా లోడుతో వెళుతున్న బొలెరో వాహనం టైర్ పంచరు పంక్చర్ అయ్యింది. దీంతో ఆ వాహనం డ్రైవర్ టైర్ మార్చేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టాడు. అటుగా అదే రూట్లో వెళుతున్న మరో బొలెరో వాహనం డ్రైవరు టైరు మార్చేందుకు సాయం చేద్దామని తన వాహనాన్ని రోడ్డు పక్కన నిలిపాడు. ఇద్దరూ కలిసి బొలెరో వాహనం టైర్ మార్చే పనిలో ఉండగా, అదో రూట్లో సిమెంట్ లోడుతో వేగంగా వచ్చిన లారీ వారిద్దరీ ఢీకొట్టింది. దీంతో బొలెరో వాహనాల డ్రైవర్లిద్దరూ మరణించారు. ఒకరు అక్కడికక్కడే మరణించగా, మరొకరు చికిత్స పొందుతూ మరణించాడు. టమాటాల లోడుతో ఉన్న బొలెరో వాహనం డ్రైవర్ పల్లపు దుర్గారావు (45) శరీరం ఛిద్రమై (మిగతా 2లో)

దుర్భరంగా పారిశుద్ధ్య కార్మికుల బతుకులు

రక్షణ పరికరాలు కూడా ఇవ్వని విఎంసి





ప్రజాశక్తి - విజయవాడ

పారిశుద్ధ్య కార్మికుల అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ప్రజలు అనారోగ్యాలకు గురికాకుండా ఏ రోజుకారోజు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ తమ ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న కార్మికుల జీవితాలు దుర్భరంగా ఉన్నాయి. జంతువుల కలేబరాలు తరలించడం దగ్గర నుండి డ్రైనేజీల్లో మురుగు, చొచ్చు, మలమూత్ర విసర్జనల వ్యర్థాలు, చెత్తా, చెదారం అన్నింటినీ తొలగిస్తూ వీధులను శుభ్రం చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు విధుల్లో కనీస రక్షణ కరువవుతోంది. దీంతో తీవ్ర అనారోగ్యాల పాలవుతూ చివరకు, రిటైర్మెంట్ కాకుండానే ఏదో ఒక జబ్బుల బారినపడుతున్నారు. తమ వేతనాలు పెంచి, పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కోరుతూ ఇటీవల క్లాప్ ఆటో డ్రైవర్లు 25 రోజులకు పైగా సమ్మె చేయగా, ఆ పని భారం మొత్తం పారిశుద్ధ్య కార్మికులపై పడింది. గాజు పెంకులు దగ్గర నుంచి ప్రమాదకరమైన వస్తువులు, ఇళ్లల్లోని వ్యర్థాలు, కుళ్లి కంపుకొడ్తున్నా నిత్యం మురుగు కూపంలోనే రోజుకు ఎనిమిది పది గంటలపాటు పనిచేస్తున్న కార్మికులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నారు. నగరపాలక సంస్థ పాలకవర్గం, అధికారులు కార్మికులకు ఎటువంటి రక్షణ పరికరాలు ఇవ్వకపోగా, మనుషులతో చేయించకూడని మలమూత్రాల తొలగింపు పనులను సైతం చేయిస్తున్నారు. పని గంటలను సైతం పరిగణలోకి తీసుకోకుండా కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. జాతీయ సఫాయి కర్మచారి నిబంధనలను బుట్టదాఖలు చేస్తూ... ప్రమాదకరమైన పనులను (మిగతా 2లో)



మంత్రి సారధికి వినతిపత్రం అందిస్తున్న నేతలు

ప్రభుత్వ ఆకాంక్షల మేరకు ఉద్యోగుల సేవలు

మంత్రి కొలుసు పార్థసారథి ఆకాంక్ష

ప్రజాశక్తి - విజయవాడ : నూతన ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజలకు సేవలందించి... రాష్ట్రం అన్ని రంగాల్లో ప్రగతిపథంలో పయనించేలా సమష్టిగా కషిచేయాలని రాష్ట్ర గహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఎపి ఎన్‌జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కేవీ శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి చౌదరి పురుషోత్తం నాయుడు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎ.విద్యాసాగర్, అసోసియేషన్ సభ్యులతో కలిసి మంగళవారం మంత్రి కొలుసు పార్థసారథిని నగరంలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా అధికారులు, ఉద్యోగులు అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలు అందించేందుకు కషిచేయాలన్నారు. సంక్షేమం-అభివద్ధి తారకమంత్రంగా తొలిరోజు నుంచి ప్రణాళికాబద్ధంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. సంక్షేమ పథకాలు, అభివద్ధి కార్యక్రమాల ఫలాలు 100 శాతం ప్రజలకు చేరువయ్యేలా చేయడం కోసం వివిధ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వంలో భాగమైన వివిధ విభాగాలు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా విధులను నిర్వహించడం ద్వారా రాష్ట్రంలో పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని అన్నారు. రాష్ట్రంలో గత ఐదేళ్లలో జరిగిన పరిణామాలను, పరిపాలన విధానాన్ని ఉద్యోగులంతా ప్రత్యక్షంగా పరిశీలించారని గుర్తు చేశారు. రానున్న ఐదేళ్ల కాలంలో రాష్ట్రం దేశంలోనే ఒక ప్రత్యేక గుర్తింపు పొందాలంటే ఉద్యోగుల సహకారం ఎంతో అవసరమన్నారు. మంత్రిని కలిసిన వారిలో కార్యదర్శి మహమ్మద్ ఇక్బాల్, అసోసియేట్ ప్రెసిడెంట్ పి.రమేష్ , కోశాధికారి వి.సతీష్, వైస్ ప్రెసిడెంట్ రామకష్ణ, సంయుక్త కార్యదర్శి దిలీప్, శివలీల, నగర శాఖ అధ్యక్షుడు సివిఆర్ ప్రసాద్, కార్యదర్శి షేక్ నజీరుద్దీన్, అసోసియేట్ ప్రెసిడెంట్ పి.రాజశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వేమూరి ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ పి.మధుసూదన రావు, వైస్ ప్రెసిడెంట్ కేసర్ గణేష్, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు మాచిరాజు అక్కిరాజు, నాలుగో తరగతి ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.చంద్రశేఖర్, సహాధ్యక్షులు పి.సాయిరాం తదితరులు ఉన్నారు.

మొదటిపేజీ తరువాయి



వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న డిఎంహెచ్‌ఒ సుహాసిని

పడకేసిన మంచినీటి పథకాలు

సరఫరా చేయాలనే ఉద్దేశంతో ప్రారంభించిన జలజీవన్ మిషన్‌కు నిధుల గ్రహణం పట్టుకుంది.

వైద్య శిబిరాలను పర్యవేక్షిస్తున్న డిఎంహెచ్‌ఒ

జగ్గయ్యపేట పరిసర ప్రాంతాల్లో అతిసార కేసులు నమోదైన నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఎం.సుహాసిని పరిస్థితులను ఎప్పటికప్పుడు అక్కడే ఉండి సమీక్షిస్తున్నారు. జగ్గయ్యపేట మండలం షేర్ మహ్మద్ పేట, చిలకల్లు, వత్సవాయి మండలం మక్కపేటలల్లో వైద్య శిబిరాలను కొనసాగిస్తున్నారు. ఈ వైద్య శిబిరాలను ఆమె సందర్శించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ప్రజలతో మాట్లాడి వారు ఉపయెగించే నీటి గురించి అడిగి తెలుసుకున్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటరు (సిహెచ్‌సి)లో మంగళవారం కొత్తగా 11 కేసులు నమోదయ్యాయి. 15 కేసులు స్వస్థత చేకూరి డిశ్చార్జి అయ్యాయి. చికిత్సలో పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుహాసిని తెలిపారు. అలాగే అన్ని విభాగాలు సమన్వయంతో నివారణా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. డిసిహెచ్‌ఎస్ డాక్టర్ బిసికె నాయక్, డిపిఎంఒ డాక్టర్ నవీన్, ఎపిడిమియాలజిస్ట్ డాక్టర్ స్నేహ సమీర, డాక్టర్ బాలజీ, డాక్టర్ వాసంతి, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ విద్యాసాగర్, ఆర్‌ఆర్‌టి బందం, జిల్లా ఎపిడిమిక్ విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
మున్సిపల్ కమిషనర్ సిహెచ్ నాగమల్లేశ్వరరావు

వర్షాకాలం, వాతావరణంలో మార్పుల దృష్ట్యా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జగ్గయ్యపేట మున్సిపల్ కమిషనర్ సిహెచ్.నాగమల్లేశ్వరరావు సూచించారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ అంటువ్యాదులు ఒకరి నుండి మరొకరికి త్వరగా సంక్రమించే అవకాశం ఎక్కువగా ఉన్నందున ఈగలు, దోమలు వాలిన ఆహార పదార్థాలు తినకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. వేడుకల్లో మాంసాహారం భోజనం నిషేధించాలని కోరారు. మాంసాహారం భుజించడం, రోడ్ల మార్జిన్లలో పానీపూరీ, నూడిల్స్ వంటివి తినడం, కలుషిత నీరు తాగడం వల్ల ఎక్కువ మంది ప్రస్తుతం అతిసార బారినపడ్డారని తెలిపారు. అందువల్ల అటువంటి పదార్థాలను మానివేయాలని, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని సూచించారు. మంగళవారం నాటికి పట్టణ పరిధిలో 27 మంది అతిసార బారినపడగా, వీరిలో 18 మంది పూర్తి ఆరోగ్యంతో డిశ్చార్జి అయ్యారని తెలిపారు. మంగళవారం కొత్తగా ఏడు కేసులు నమోదయ్యాయని, స్వల్ప అస్వస్థత కారణంగా ముందు జాగ్రతగా ఆస్పత్రిలో చేరారని తెలిపారు.

ప్రజలకు శుద్ధి చేసిన నీరు సరఫరా
ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఇ డి.వెంకటరమణ

అధికారులు తీసుకున్న చర్యల కారణంగా అతిసార కేసులు వెనుకపట్టు పట్టాయి. అతిసార ప్రభావిత గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా శుద్ధి చేసిన మంచినీటిని సరఫరా చేస్తున్నాం. ప్రజలు వాంతులు, విరోచనాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నాం. త్వరలోనే అతిసార నుంచి ప్రజలు బయటపడతారు. ఇందుకోసం ఆయా శాఖల అధికారులు రేయింబవళ్లూ శ్రమిస్తున్నారు.

దుర్భరంగా పారిశుధ్య కార్మికుల బతుకులు

రాత్రింబవళ్లు చేయిస్తున్నారు. ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 12-1 గంట వరకు పని చేసిన కార్మికులు... మళ్లీ సాయంత్రం 3 నుండి 5 గంటల వరకు కూడా పని చేయక తప్పడం లేదు. కార్మిక చట్టాలు వర్తించడం లేదు. కనీస వేతనాలు అమలు లేదు. పని ప్రదేశాల్లో భద్రత కరువైంది. మహిళా కార్మికులపై పలు రూపాల్లో వేధింపులు తప్పడం లేదు. కార్మికుల ఇబ్బందులు, వారి అనారోగ్య సమస్యలను పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయింది. నగరంలో రోజుకు 600 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుంది. 64 శానిటేషన్ డివిజన్ల పరిధిలో కొండలు, గుట్టలు, డ్రైన్లు, మైదానం ప్రాంతాలు, ఇలా అనేక రకాలుగా ఉన్నప్పటికీ కార్మికులు అష్టకష్టాలు పడుతూ స్వీపింగ్, క్లీనింగ్ చేయాల్సిందే. పెరిగిన పని భారంతో కనీసంగా మరో 2 వేల మంది కార్మికులు అవసరమని కౌన్సిల్ సాక్షిగా రాజకీయాలకతీతంగా కొన్నేళ్ల నుంచి డిమాండ్ వినిపిస్తున్నా, కార్మికుల భర్తీ జరగడంలేదు. ఉన్న కార్మికులపై పని భారం తగ్గించే చర్యలు కానీ జరగడం లేదు. కనీసంగా చేతికి గ్లౌజ్‌లు, పారలు, బొచ్చలు, రేకులు ఇచ్చే పరిస్థితి లేదు. సబ్బులు, నూనెలు, బట్టలు, ఏళ్ల తరబడి ఇవ్వడం మానేశారు. చెత్త సేకరణకు ట్రై సైకిళ్లు కూడా లేవు. మురుగు, చెత్తా, చెదారం, వ్యర్థాలు, జంతు కళేబరాలను చేతులతోనే ఎత్తేయాల్సి వస్తోందని కార్మికులు వాపోతున్నారు.

పని భారం తగ్గించాలి
మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ నగర నాయకులు టి.ప్రవీణ్

ప్రమాదాల నడుమ జీవితాలను పణంగా పెట్టి పారిశుధ్య కార్మికులు పని చేయాల్సి వస్తోంది. వారిపై పని భారం తగ్గించాలి. వారికి పని భద్రత కల్పించాలి. రక్షణ పరికరాలు ఇవ్వాలి.

కార్మిక శాఖాధికారికి సామూహిక రాయబారం


రాష్ట్రంలో నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలిని ప్రారంభించి పలు సంక్షేమ పథకాలను అమలు చేశారని తెలిపారు. వేలాది మంది కార్మికులు వెల్ఫేర్ బోర్డు ద్వారా లబ్ధి పొందారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 30 లక్షల మంది నిర్మాణ కార్మికులు వెల్ఫేర్ బోర్డు ఉందన్న భరోసాతో ఉన్నారని తెలిపారు. కానీ కార్మిక శాఖ 2020 సెప్టెంబరు 7న జారీ చేసిన మెమో నెం.1214 వల్ల అప్పటివరకు కార్మికులకు అందుతున్న సంక్షేమ పథకాలన్నీ నిలిచిపోయాయని తెలిపారు. అప్పటి నుండి ఎలాంటి సంక్షేమ పథకాలు కార్మికులకు అమలు జరగడంలేదన్నారు. 2019 నుండి బోర్డు ద్వారా రకరకాల సంక్షేమ పథకాలను శాంక్షన్ చేసి కూడా వాటికి చెల్లించాల్సిన నగదు చెల్లించటం లేదన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మెమో 1214ను రద్దు చేసి సంక్షేమ పథకాలను బోర్డు ద్వారా యధాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో సంక్షేమబోర్డు ద్వారా 2022 ఆగస్టు 2న కలెక్టర్ ద్వారా తమ యూనియన్‌కి పంపిన లెటర్ ద్వారా 1901 మందికి రూ.3,96,42,900 పరిహారాలు ఇవ్వడానికి ఆమోదం అయ్యాయని తెలిపారు. మిగిలిన అప్లికేషన్‌లు స్క్రూటిని కమిటీ ముందు ఆమోదానికి పెట్టాల్సి ఉందని తెలిపారు. కానీ నేటి వరకు ఒక్కరికి కూడా పరిహారం అందలేదన్నారు. దీని వల్ల కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం ప్రకారం బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ఇతర ఏ అవసరాలకు వాడకూడదని చట్టంలో స్పష్టంగా ఉందన్నారు. కానీ దానికి భిన్నంగా ఎపి రాష్ట్ర ప్రభుత్వాలు వెల్ఫేర్ బోర్డు నిధులను యధేచ్ఛగా ఇతర అవసరాలకు మళ్లించాయని విమర్శించారు. అందువల్ల ప్రభుత్వం వాడుకున్న బోర్డు నిధులను తిరిగి బోర్డుకు జమ చేయించాలని, వాటిని నిర్మాణ కార్మికుల సంక్షేమానికే వినియోగించాలని, సంక్షేమబోర్డు ద్వారా పెండింగ్ క్లయిమ్‌లు, గుర్తింపు కార్డులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నూతన రాష్ట్ర ప్రభుత్వం తమ ఎన్నికల మానిఫెస్టోలో నిర్మాణ కార్మికుల సంక్షేమబోర్డును పునరుద్ధరిస్తామని, ఇసుకను ఉచితంగా అందిస్తామని హామీ ఇచ్చిందని, ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఎన్‌టిఆర్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, అధ్యక్షులు పి.అప్పారావు, కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి కె.వేణుగోపాలరావు, ఎన్‌టిఆర్ జిల్లా నాయకులు వి.బి.రాజు, ఎస్.సుబ్బారెడ్డి, జి.అప్పారావు, జి.రాము, యం.సోమేశ్వరరావు, యం.బాబురావు, పి.శంకర్, ఎస్.కె.బాషా, మైదాసు కృష్ణ, షేక్ బాజి, షేక్ జానీ, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు డ్రైవర్లు దుర్మరణం

అక్కడికక్కడే మృతిచెందాడు. అతడు పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం కొండమోడు గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. అలాగే సాయం చేసేందుకు వచ్చిన మరో బొలెరో వాహనం డ్రైవరు పోగుశెట్టి చైతన్య (21) విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. ఆయన ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం కన్నాపురం గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. మూడు వాహనాలు విజయవాడ వైపు నుండి ఏలూరు వైపు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతుల కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆత్కూరు ఎస్‌ఐ పైడి బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



రోడ్డు ప్రమాద దృశ్యం


పైలెట్ చెరువు


ఫిల్టర్ బెడ్


పంపింగ్ మిషనరీ గది

అలంకారప్రాయంగా పైలెట్ ప్రాజెక్టులు

కోట్లు ఖర్చుపెట్టినా ప్రజల దాహార్తి తీరని పరిస్థితి

ప్రజాశక్తి-గన్నవరం: గత పాలకుల నిర్లక్ష్యం వల్ల అలంకార ప్రాయంగా పైలెట్ ప్రాజెక్టులు దర్శనమిస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యం, పాలకుల అలక్ష్యంతో ప్రాజెక్టు ఏర్పాటు లక్ష్యం ప్రజలకు దూరమైంది. రూ. కోట్లతో నిర్మించిన పైలెట్ ప్రాజెక్టులు మెయింటెనెన్స్ లేక వెలవెలబోతున్నాయి. సుమారు రెండు దశాబ్దాల క్రితం అప్పటి ప్రభుత్వం హయంలో మండలంలోని అల్లాపురం, తెంపల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టులు నిర్మించారు. ఈ రెండింటి ద్వారా 23 గ్రామాలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో నిర్మించిన ప్రాజెక్టులు మూలనపడ్డాయి. రోజుకు 20లక్షల లీటర్లకు పైగా ప్రజలకు తాగునీరు సరఫరా అయ్యేది. కాల క్రమేణ మెయింటెనెన్స్ సరిగా లేకపోవటంతో ప్రాజెక్టుకు సంబంధించిన యంత్ర పరికరాలు, ఫిల్టర్ బెడ్లు నాశనమయ్యాయి. మండలంతో పాటు ఆగిరిపల్లి మండలంలో పలు గ్రామాలకు నీరు వెళ్లేది. ఈ రెండు ప్రాజెక్టులకు ఏలూరు కాలువ నీటితో నింపేవారు. కాలువలో నీటి లెవెల్ లేకపోవటంతో తెంపల్లి పైలెట్ ప్రాజెక్టును నింపటం కష్టమైంది. అధికారులు ప్రత్యామ్నాయం చూడలేకపోవటంతో నీటి సరఫరా నిలిచిపోయింది. ఇటీవల పట్టిసీమ నీరు పోలవరం కాలువ నుండి నింపారు. ఆ నీటితో గ్రామం వరకే కొద్ది రోజులు అందించారు. ఇప్పుడు నీరు ఎండిపోయాయి. నిధులు లేక మెయింటెనెన్స్ చేయలేకపోతున్నామని అధికారులు చెబుతున్నారు. అల్లాపురం ప్రాజెక్టులో నీరు లేదు. ఫిల్టర్ బెడ్లను ఉపయోగిస్తున్నారు. వాటిని సక్రమంగా శుభ్రం చేయకపోవటంతో పాకుడు పట్టింది. వేసవిలో ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తాయని ఎదురుచూసిన ప్రజలకు నిరాశ ఎదురైంది. ఇప్పటికైన అధికారులు, పాలకులు ఈ ప్రాజెక్టులపై దష్టి సారించి వినియోగంలోకి తీసుకురావాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

'ఉద్యోగ భద్రత కల్పించాలి'

ప్రజాశక్తి-గన్నవరం: నిడమనూరు గ్రామంలో ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న సూపర్ వైజర్లు, సేల్స్ మెన్లు మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిడమానూరు ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థ పరిధిలో ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న సూపర్ వైజర్లు, సేల్స్ మెన్లుకి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వం హయాంలో డిస్ట్రిక్ సెలెక్షన్ కమిషన్ ద్వారా 80 మంది సూపర్ వైజర్లు, 250 మంది సెల్స్ మెన్స్ నియమించబడ్డారని తెలిపారు. నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టెండర్ పాలసీ ప్రవేశపెట్టబోతుందని ప్రసార మాధ్యమాల్లో వార్తలు వస్తున్నాయని చెప్పారు. టెండర్ పాలసీ తీసుకురావడం ద్వారా తాము రోడ్డున పడతామని అవేదన వ్యక్తం చేశారు. నూతన మద్యం పాలసీ విధానంపై ఎటువంటి అభ్యంతరాలు లేవని ప్రభుత్వ నిర్ణయానికే కట్టుబడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్, మాధవరావు దేవరపల్లి విజయ్ రామ్, నాగరాజు, కళ్యాణ్, బైట్రు సతీష్, సైకిరి రాజేష్ పాల్గొన్నారు.

'మత్తు'తో జీవితాలను నాశనం చేసుకోవద్దు : డిఎస్పి


మాట్లాడుతున్న డిఎస్పి శ్రీకాంత్

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మత్తు పానీయాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని గుడివాడ డిఎస్పి పి.శ్రీకాంత్ కోరారు. స్థానిక ఎఎఎన్ఎం అండ్ వివిఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు యాంటీ డ్రగ్స్, యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత దేశానికి పట్టుకొమ్మలని వారు మంచి ఆలోచనలు కలిగి ఉండాలని సమాజాభివృద్ధికి తద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్టు అనుమానం వచ్చినా, విక్రయిస్తున్నట్టు తెలిసిన పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడివాడ రూరల్ సిఐ కెఎస్ బాబు, గుడ్లవల్లేరు ఎస్ఐ జి.సత్యనారాయణ, పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ ఎన్.రాజశేఖర్ పాల్గొన్నారు. **కంకిపాడు :** ఈడుపుగల్లు గ్రామంలో హైస్కూల్ విద్యార్థులకు మాదకద్రవ్యాల అనర్థాలపై కంకిపాడు ఎస్ఐ సందీప్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు బానిసై యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. సరదాగా చేసుకునే అలవాటు మానలేని విధంగా మారి జీవితాలను చిన్నాభిన్నం చేస్తుందని చెప్పారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ సందీప్


పోలవరం కుడి కాల్వను పరిశీలించిన బృందం


పోలవరం కుడికాలువను పరిశీలిస్తున్న అధికారులు, రైతులు

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం నియోజకవర్గంలోని పోలవరం కుడికాలువ కింద ఉన్న ఆయకట్టుదారులకు పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను అందించడానికి వెంటనే ప్రణాళిక తయారు చేయాలని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు జలవనరులశాఖ అధికారులకు ఆదేశించారు. ఈ సూచనలతో మంగళవారం హనుమాన్ జంక్షన్ పోలవరం కుడి ప్రధాన కాలువ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆరేటి హనుమాయమ్మ, హనుమాన్ జంక్షన్ విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.శ్రీనివాసరావు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమావరప్రసాద్, కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు, రంగన్నగూడెం సర్పంచి కసుకుర్తి రంగామణి, వీరవల్లి సర్పంచ్ పిల్లా అనిత తదితరులతో కూడిన ప్రతినిధి బృందం పోలవరం కుడి కాలువ రంగన్నగూడెం గ్రామంలోని 129 కిలోమీటర్ల దగ్గర వెట్టివాగు మీద గతంలో మోటార్లు ఏర్పాటు చేసిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఆయకట్టు రైతులతో చర్చించారు. అనంతరం రంగన్నగూడెం ఊర చెరువుకు సాగునీరు వెళ్లే పాయింటు, ఎన్ఎస్‌పి సబ్ మైనర్ నుంచి సాగునీరు వెళ్లే పాయింటు, రేమల్లె, వేలేరు, వీరవల్లి, కోడూరుపాడు, బండారుగూడెం, అంపాపురం, పల్లెర్లమూడి ఎస్కేపు తదితర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటగోపాలకృష్ణారావు మాట్లాడుతూ 2015 నుంచి 2019 వరకు పట్టిసీమ నుంచి కృష్ణా డెల్టాకు 358 టీఎంసీలు సాగునీరు ఇవ్వడం వల్ల కృష్ణా డెల్టా రైతులకు 45 వేల కోట్లు ఆదాయం రావడమే కాకుండా భారతదేశ జిడిపిలో కృష్ణాజిల్లా రెండో స్థానంలో నిలిచిందన్నారు. ఒక వారం రోజుల్లో పట్టిసీమ ద్వారా గోదావరి జలాలు గన్నవరం ప్రాంతానికి వస్తున్న నేపథ్యంలో పోలవరం కుడికాలువ నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులను దృష్టిలో పెట్టుకొని కుడికాలువ కింద ఆయకట్టుకు గోదావరి జలాలను గ్రావిటీ ద్వారా, అవసరమైన చోట్ల మోటార్ల ద్వారా అందించటానికి గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం అభినందనీయం అన్నారు.

వెంకయ్యనాయుడును కలిసిన వెనిగండ్ల

ప్రజాశక్తి-గుడివాడ: భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు లాంటి మహానుభావులతో మర్యాదపూర్వకంగా కలవడం ఎంతో గర్వంగా ఉందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఢిల్లీలోని ఆయన స్వగహంలో వెంకయ్య నాయుడును మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, ఎమ్మెల్యే రాము ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము కొద్దిసేపు వెంకయ్య నాయుడుతో ముచ్చటించి గుడివాడ అభివద్ధి కోసం రూపొందించుకున్న ప్రణాళికలను వివరించారు. చక్కటి విజన్‌తో ప్రజలకు సేవ చేసేందుకు ఉత్సాహం చూపుతున్న రామును మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రజలకు మంచి చేసేలా రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించాలన్నారు. రాజకీయాల్లో లెజెండ్ అయిన వెంకయ్య నాయుడు సూచనలు పాటిస్తూ ముందుకు వెళతానని, పెద్దలు వెంకయ్య నాయుడు చెప్పిన ప్రతి మాట ఎంతో విలువైనదన్నారు. రాజకీయాల్లో వెంకయ్య నాయుడు లాంటి గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని ప్రజా ప్రతినిధులంటే మరింత గౌరవం పెరిగేలా పనిచేస్తానన్నారు. బూతులు మాట్లాడడం, రాజకీయ కక్ష సాధింపు నాకనవసరమని చెప్పారు. గుడివాడ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం, గుడివాడను అభివద్ధి పథంలోకి తీసుకువెళ్లడమే నా లక్ష్యమని తెలిపారు.



నేడు, రేపు తాగునీటి సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ పురపాలక సంఘ పరిధిలోని 15వ వార్డు గుడ్‌మెన్‌పేట రిజర్వాయర్ పరిధిలోని 16,17,18 వార్డులకు త్రాగునీటికి అంతరాయం కలుగుతుందని మున్సిపల్ ఇంజనీర్ బి విజయదుర్గ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నేషనల్ హైవే అథారిటీవారు ఆర్‌వోబి నిర్మాణ పనులు చేపట్టి యున్నందున పంపింగ్ మెయిన్, డిస్ట్రిబ్యూషన్ పైప్‌లైన్ ఇంటర్ కనెక్షన్ చేపట్టి యున్నందున ఈనెల 26, 27 తేదీలలో పైప్ లైన్ ద్వారా త్రాగునీటిని తాత్కాలికంగా నిలిపివేయబడునని విజయదుర్గ తెలిపారు.

కొండాలమ్మ దేవస్థానంలో వేలంపాటలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండలంలోని వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో మంగళవారం టెండర్లు మరియు వేలము పాటలు నిర్వహించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. ప్రసాదముల తయారీకి కిరాణా సప్లయి చేయుటకు మచిలీపట్నం చెందిన శ్రీ వెంకటేశ్వర జనరల్ స్టోర్స్, ప్రసాదముల ప్యాకింగ్ కవర్లు సప్లయికి అయ్యప్ప సూపర్ మార్కెట్ అమరావతి వారు దక్కించుకున్నారు. శానిటేషన్ సామాగ్రి సప్లయికి టెండర్లకు ఎవరు పాల్గొనని కారణంగా వాయిదా వేశారు. అమ్మవారికి యాత్రికులు సమర్పించిన చీరలు మరియు జాకెట్లు ప్రోగుచేసుకోను లైసెన్సు హక్కును రూ.15.50 లక్షకు నారగాని శ్రీనివాసరావు, కొబ్బరి చెక్కలు పోగు చేసుకోను లైసెన్సును రూ.7.01 లక్షలకు పరస రవిశంకర శ్రీనివాస్ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం తనిఖీ అధికారి కె శ్రీనివాసరావు, కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్‌బాబు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ వర్ల విజయోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి-పమిడిముక్కల: టిడిపి పేదల సంక్షేమం కోసం స్థాపించిన పార్టీ అని పామరు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. మంగళవారం మంటాడలో ఆయన విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి విజయానికి కారకులైన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంటాడ గ్రామ సర్పంచ్ నందమూరి వీరమ్మ, కుమ్మర రామారావు, జక్క శ్రీనివాసరావు, నాదెండ్ల సుబ్రహ్మణ్యం, కందిమల్ల సుబ్రహ్మణ్యం, సర్పంచ్ ముళ్లపూడి సునీత తదితరులు పాల్గొన్నారు.



నీటి సరఫరా సక్రమంగా చేయాలని

ఖాళీ బిందెలతో మహిళలు ధర్నా

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నీటి సరఫరా సక్రమంగా ఇవ్వాలని, స్వచ్ఛమైన మంచినీరివ్వాలని కోరుతూ సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో 50వ డివిజన్ సిఎస్ఐ చర్చి వద్ద ఐద్వా, స్థానిక మహిళలు రోడ్డుపైకి చేరి ఖాళీ బిందెలతో నిరసనకు దిగారు. ఈ సందర్భంగా బోయి సత్యబాబు మాట్లాడుతూ కృష్ణా నది పక్కనే ఉన్నా చాలా కాలంగా మంచినీరు సరఫరా సక్రమంగా జరగకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. నగరంలో మాత్రం మంచి నీటి కొరతతో, అపరిశుభ్ర నీటి కోరల్లో ప్రజలు అల్లాడుతున్నారని కార్పొరేటర్ బోయి సత్యబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ ప్రజలు అత్యవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించలేకపోవడం దురదృష్టకరమన్నారు. మంచినీటి కొరత నివారించాలని, స్వచ్ఛమైన మంచినీరివ్వాలని, లీకేజీలు బాగుచేయాలని నగరపాలక సంస్థ మంచినీటి విభాగం అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. కలుషిత మంచినీటి సరఫరా వల్ల డయేరియా వ్యాధి ప్రబలుతోందని, దీంతో అనేకమంది చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కలుషిత మంచి నీటిని తాగి ఇప్పటివరకు డయేరియా వంటి వ్యాధుల భారీన పడి 15 మంది చనిపోయారని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నగరంలో మంచినీటి సరఫరాను మెరుగుపరిచి నీటి కొరతను అరికట్టాలని, లేకుంటే కార్పొరేషన్ కార్యాలయాల ముట్టడి చేస్తామని హెచ్చరించారు. మాజీ కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన ప్రజలు కనీస మౌలిక సదుపాయాలు కల్పనకు నోచుకోలేదని, వాటిని కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని అన్నారు. తాగటానికి మంచినీరు కూడా సరఫరా చేయలేని స్థితిలో విఎంసి అధికారులు ఉన్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా కమిషనర్ దినకర్ పుండ్కర్ ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో 50వ డివిజన్ సిపిఎం కార్యదర్శి గాదె సుబ్బారెడ్డి, ఏ.శ్రీనువాసు, షేక్ సైదా, డి.ఎల్లారావు, సుసిరాజు, వరలక్ష్మి. విజయ, ఇందిర, మేరీ, స్థానిక మహిళలు, సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



డిజిపిని కలిసిన బుద్ధా

ప్రజాశక్తి- వన్‌టౌన్ : ఆంధ్రప్రదేశ్‌కు నూతనంగా నియమితులైన రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావును టిడిపి నాయకులు, ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జి బుద్దా వెంకన్న మంగళవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిజిపిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.

వెంకటేశ్వర స్వామి దర్శనానికి యాత్రికులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక చిట్టినగర్‌లో వేంచేసి ఉన్న శ్రీ పద్మావతి గోదాదేవి సమేత గరుడాచల స్థిత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవ స్థానంలో శ్రీవారి త్రయో దశ బ్రహ్మోత్సవాల సందర్భంగా అయిదో రోజైన మంగళవారం ఉదయం శ్రావణ నక్షత్రం సందర్భంగా పలు కార్యకమాలు నిర్వహించారు. సాయంత్రం 7 గంటల నుండి ఉత్సవమూర్తులను ఆలయం మాడవీధుల్లో ద్వాదశ ప్రదక్షిణలు, అనంతరం స్వామివారి పవళింపుసేవ నిర్వహించారు. ఊరేగింపులో ఆలయ కమిటీ సభ్యులు, యాత్రికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు (న్యాయవాది), ఉపాధ్యక్ష్యులు మరుపిళ్ల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి- వన్‌టౌన్ : వన్‌టౌన్‌లో గల సరస్వతీ ప్లాజాలో బలివాడ రామారావు ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ బిఎస్‌కె పట్నాయక్, కృష్ణా జిల్లా శిష్టకరణ సంఘం ఆధ్వర్యంలో పేద శిష్టకరణ విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ట్రస్ట్ చైర్మన్ బలివాడ శివకుమార్ పట్నాయక్ అధ్యక్షత వహించగా ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘం అధ్యక్షులు పోలు మహంతి ఉమామహేశ్వరరావు, బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రూప్‌వన్ ఆఫీసర్‌గా ఎన్నికైన శ్రీకాకుళం జిల్లాకు చెందిన పోలుమహంతి వెంకట సాయి మనోజ్, బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఏపీ చైర్మన్ అత్తులూరి నాగమల్లేశ్వరరావు, రాకేష్ పబ్లిక్ స్కూల్, గౌతమ్, భారత విద్యానికేతన్ స్కూళ్ల అధినేతలు, ప్రముఖ సామాజిక వేత్త చింతలపూడి సత్యనారాయణ పాల్గొన్నారు.

మోసం చేసిన వ్యక్తిపై యువతి ఫిర్యాదు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ప్రేమించానని చెప్పి తనను ఒక వ్యక్తి మోసం చేశాడని తను న్యాయం చేయాలని ఓ యువతి మంగళవారం చిల్లకల్లు పోలీసులకు ఫిర్యాదు చేసింది. వివరాల ప్రకారం... విజయవాడకు చెందిన యువతిని చిల్లకల్లుకు చెందిన ఒక యువకుడు ప్రేమించానని నమ్మించాడని యువతి ఫిర్యాదులో పేర్కొంది. ఐదేళ్లుగా తనను ప్రేమిస్తున్నానని చెప్పి ఇప్పుడు పెళ్లి చేసుకునేందుకు నిరాకరించినట్లు తెలిపింది. తన వద్ద కొంత డబ్బు కూడా తీసుకున్నట్లు యువతి పేర్కొంది. దీంతో సోమవారం యువకుడి ఇంటిముందే న్యాయం కోసం కూర్చోవడంతో యువకుడి తల్లిదండ్రులు యువతిపై దాడిచేసినట్లు ఆమె తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. తనకు న్యాయం చేయాలని యువతి కోరుతోంది.

బొమ్మసానికి సత్కారం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థుల విజయం కోసం కృషిచేసిన టిడిపి నాయకులు బొమ్మసాని సుబ్బారావును ఎన్టీఆర్ జిల్లా బిసి సెల్ వైస్ ప్రెసిడెంట్ ఉప్పూడి రాము, టిడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ షేక్ తాజుద్దీన్, అబ్దుల్ మతీన్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో ఎన్డీయే విజయం కోసం బొమ్మసాని అహర్నిశలు కృషిచేశారని కొనియాడారు. ఎన్డీయే ఘనవిజయం సాధించడం పట్ల బొమ్మసానికి శుభాకాంక్షలు తెలిపారు.

పైపులైను పగిలి తాగునీరు వృథా



పగిలిన పైపును చూపిస్తున్న ఆదిలక్ష్మి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజక వర్గంలోని 50వ డివిజన్ అబ్దుల్ ఖాదర్ సెంటర్‌లో ప్రధాన పైపులైన్ పగిలిపోయి మంచినీరు వృథాగా పోతున్నా పట్టించుకున్న నాధుడు లేడని సిపిఎం మాజీ కార్పొరేటర్, మహిళా సంఘం నాయకురాలు గాదె ఆదిలక్ష్మి తెలిపారు. పరిస్థితిని మంగళవారం గాదె ఆదిలక్ష్మి 'ప్రజాశక్తి' దృష్టికి తీసుకువచ్చారు. ఆమె మాట్లాడుతూ పశ్చిమంలో ఎక్కువ శాతం మంది ప్రజలు పేదలని, వారు కొండ ప్రాతంలో నివాసం వుంటారని తెలిపారు. అయితే అబ్దుల్ ఖాదర్ సెంటర్‌లో ప్రధాన పైపులైన్ పగిలిపోయి పది రోజులుగా మంచినీరు వృథాగా పోతూనే వున్నా సంబంధిత విఎంసి మంచినీటి విభాగం అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించటంపై ఆమె మండిపడ్డారు. ఈ పైపులైన్ల గుండా కొండ ప్రాంత వాసులకు మంచినీరు సరఫరా అవుతుంది. గత కొంత కాలంగా కొండ ప్రాంతంలో మంచినీరు సరిగా సరఫరా గాకపోవటంతో మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఆ వచ్చే కాస్త మంచినీరు కూడా రంగు నీరుగా, మురుగు వాసనతో వస్తున్నాయని ఆమె తెలిపారు. ఇప్పటికే పాచితో చూడిన పచ్చరంగు నీరు కుళాయిల ద్వారా రావటంతో నగరంలో అతిసార వ్యాధి బారిన పడి అనేకమంది మృత్యువాత పడుతున్నారని ఆమె తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఖాదర్ సెంటర్‌లో పగిలిపోయిన పైపులైన్‌కు మరమ్మతులు చేసి, కొండ ప్రాంత వాసుల నీటి ఇబ్బందులు తొలగించాలని ఆమె కోరారు. లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో స్థానికులతో కలిసి ఆందోళన చేపట్టాల్సి వస్తుందని తెలిపారు.

నగర బహిష్కరణను ఉల్లంఘించిన నిందితుడికి రిమాండ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నగర బహిష్కరణను ఉల్లంఘించిన నిందితునికి టూటౌన్ పోలీస్‌స్టేషన్ సిఐ గణేష్ రిమాండ్‌కు విధించిన సంఘటన మంగళవారం జరిగింది. టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని చిట్టినగర్, కడికల మస్తాన్ వీధికి చెందిన షేక్ సలీం (32) ఆర్.ఆర్ చికెన్ షాపులో పనిచేస్తాడు. టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఇతనిపై కొట్లాట, గంజాయికి సంబంధించిన సుమారు 17 కేసులు ఉన్నాయి. టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో లా అండ్ ఆర్డర్ సస్పెక్ట్ షీట్ ఉంది. ఈ నేపథ్యంలో 2023 డిసెంబర్ 29న విజయవాడ పోలీస్ కమిషనర్ షేక్ సలీంను నగర బహిష్కరణ చేశారు. ఇతడు నగరు బహిష్కరణ ఉత్తర్వులను ఉల్లంఘించి జూన్‌లో విజయవాడ వచ్చి మద్యం మత్తులో భార్యాబిడ్డలతో గొడవపడి రోడ్డు మీద పెద్దపెద్దగా అరుస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగించేలా ప్రవర్తించటంతో ఇతనిపై సిఆర్ నెం 297/2024 నమోదు చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన షేక్ సలీంను చట్టప్రకారం అదుపులోకి తీసుకుని టూ టౌన్ సిఐ గణేష్ మంగళవారం రిమాండ్‌కు తరలించారు.



రక్తహీనతపై అవగాహన

ప్రజాశక్తి - తిరువూరు : వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళ వారం సికిల్ సెల్ రక్త హీనత లక్షణాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తిరువూరు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ రేష్మా బేగం ఆధ్వర్యంలో సికిల్ సెల్ రక్తహీనత లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను 8వ సచివాలయ ఆరోగ్య కార్యదర్శి పి.రమాదేవి సోమవారం వివరించారు. అవగాహనతోనే ఈ వ్యాధి నివారణ సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. ఇది జన్యుపరమైన వ్యాధని, తల్లిదండ్రుల నుంచి పిల్లలకు సంక్రమిస్తుందని పేర్కొన్నారు. ముఖం పాలిపోయినట్లు కనిపించడం, తరచూ అస్వస్థతకు గురికావడం, చాతిలో నొప్పి, కీళ్ళ నొప్పులు, కళ్ళు పసుపు రంగులో కనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడితే వెంటనే ప్రభుత్వ ఆసుప త్రికి వెళ్లి వైద్యాధికారిని సంప్రదించాలని రమాదేవి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ మురళీకష్ణ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. పలు అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలో కూడా సికిల్ సెల్ ఎనేమియాపై హెల్త్ సెక్రటరీలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.



అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

వైసిపి వార్డు సభ్యుని రాజీనామా

ప్రజాశక్తి - విస్సన్నపేట : మండలంలోని నరసాపురం గ్రామానికి చెందిన ఐదో వార్డ్ మెంబర్ పసుపులేటి రాంబాబు వ్యక్తిగత కారణాల వల్ల రాజీనామా పత్రాన్ని ఎంపీడీవో విజయ కుమారికి అందించారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి ఝాన్సీ రాణి పాల్గొన్నారు.

మూఢ నమ్మకాల నియంత్రణ చట్టాన్ని తేవాలి

ప్రజాశక్తి - తిరువూరు : ఆధునిక కాలంలో కూడా వివిధరకాల మూఢ నమ్మకాలకు అమాయక ప్రజలు బలౌతున్నారని, నూతనంగా ఏర్పడిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మూఢ నమ్మకాల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని జనవిజ్ఞానవేదిక (జెవివి) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.గంగాధర్ కోరారు. సోమవారం రాత్రి తిరువూరులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన జనవిజ్ఞాన వేదిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం నిర్దేశించిన మేరకు ప్రజలలో శాస్త్రీయ ఆలోచ నలు పెంచ డాని కి ప్రభుత్వాలు కృషి చేసి సైన్స్ ప్రచార సంస్థ లను ప్రోత్స హిం చాలని గంగాధ ర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా ఉపాధ్య క్షుడు ఎం.హరికృష్ణ, నాయకులు ఎం. రాంప్రదీప్, డి.సు దర్శన్, ఎం.సుధాకర్, బి.సైదులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గంగాధర్



ప్రజలతో మాట్లాడుతున్న చంటి

ప్రజాదర్బార్

ప్రజాశక్తి- వన్‌టౌన్ : స్థానిక 52వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) డివిజన్ పర్యటనలో భాగంగా మంగళవారం హేమాసింగ్ వీధిలో పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలతో ప్రజాదర్బార్ నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యర్థ పదార్థాల చెత్తను టబ్‌లో వేసి కార్పొరేషన్ సిబ్బందికి ఇవ్వాలని, కాలువల్లో చెత్త వెయ్యకూడదని, మురుగునీరు నిల్వ ఉంచకుండా శుభ్రం చేసుకోవాలని చంటి తెలిపారు. యోగా గొప్పతనాన్ని వివరించారు. మన శరీరంలో వేలనాడులు ఉంటాయి గనుక వాటిని ఉత్తేజ పరిచినప్పుడే మన ఆరోగ్యం మన చేతుల్లో ఉంటుందని, యోగాలో భాగంగా అందరితో చప్పట్లు కొట్టిస్తూ నవ్వించారు.

రెచ్చిపోతున్న మట్టి మాఫియా..!



కట్లపల్లిలోని చేపల చెరువుగా మారుతున్న పంట పొలాలు

చేపల చెరువులకు ఇష్టానుసారం అనుమతులు

చక్రం తిప్పుతున్న మండలస్థాయి ఉద్యోగి

ప్రజాశక్తి-పెడన: కొత్త ప్రభుత్వం ఏర్పడి పక్షం రోజులు గడవకముందే ప్రభుత్వాదాయానికి భారీ గండి కొడుతున్నారు. ఇదంతా ఎక్కడో మారుమూల ప్రాంతం అనుకుంటే పొరపాటే. సాక్షాత్తు భూగర్భ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఇలాకాకు కూతవేటు దూరములో ఉన్న పెడన నియోజవర్గం చోటు చేసుకోవడం గమనార్హం. వీరిపై కొరడాలు ఝులిపించాల్సిన అధికారులు నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి పట్టించుకోవడం లేదన్న విమర్శలు కోకొల్లలు. పెడన అర్బన్, రూరల్ గ్రామాల్లో మట్టి మాఫియా, చేపల చెరువుల తవ్వకాలు కొనసాగుతున్నాయి. పట్టణ పరిధిలోని 9, 10వ వార్డులు, కట్లపల్లి గ్రామంలోని అభయాంజనేయ స్వామి గుడి ఎదురుగా చేపల చెరువులో తవ్వడంతో పాటు పక్కనే ఉన్న పంట కాలవ గట్లను సైతం తవ్వేస్తున్నారు. వీటిల్లోని మట్టిని పట్నంలోని 1, 2, 22, 23, 11 వార్డులతో పాటు 216 జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న అనుమతి లేని వెంచర్లకు క్రయవిక్రయాలు చేస్తున్నారు. ఇదంతా చూస్తున్న పక్కనే ఉన్న బల్లిపర్రు, మడక, కాకర్లమూడి గ్రామాల్లో మచిలీపట్నానికి చెందిన టిడిపి, జనసేన నాయకులు ప్రోక్లైన్లు, జెసిబిలు ట్రాక్టర్లతో వందలాది ట్రక్కుల మట్టిని నిల్వలు చేశారు. అంతేకాకుండా ఆయా గ్రామాల నుంచి పెడన, మచిలీపట్నానికి రవాణా చేస్తూ అమ్మకాలు సాగిస్తున్నారు. గత 15 రోజులుగా ఈ తంతు రేయింబవళ్లు జరుగుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. పట్టణ, రూరల్ మండలంలోని దాదాపు తొమ్మిది మంది వరకు వీఆర్వోలకు, ఇద్దరు మండల స్థాయి రెవెన్యూ



అధికారులకు రెండు సార్లు చొప్పున మెమోలు అందాయి. అయినా సరే నేటికీ ఆయా అధికారుల పనితీరులో మార్పు రావడంలేదని తెలుస్తోంది. తవ్వకాలకు ఆయా బడాబాబుల వద్ద నుంచి భారీ మొత్తంలో మామూల్లు అందుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరో వారం పది రోజుల్లో ఆయా శాఖల అధికారుల బదిలీలు ఉంటాయని తెలుసుకున్న రెవెన్యూ అధికారులు అందిన కాడికి దండుకునే పనిలో పడ్డారు.

చక్రం తిప్పేది ఒకే ఒక్కడు

తహశీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి ఉద్యోగి ఒకరు ఈ మట్టి మాఫియాకు, పచ్చని పంట పొలాలను సైతం ఎలాంటి అనుమతులు లేకుండా చేపల చెరువులకు చక్రం తిప్పుతున్నట్లు తెలుస్తోంది. మండలంలోని ఏ గ్రామంలో తవ్వకాలు జరిగినా ముందుగా ఆయా వాహనాల యజమానులు, మట్టి మాఫియా బడాబాబులు ముందుగా ఆయనను కలిసి సొమ్ము ముట్ట చెప్పాల్సిందే లేదంటే రాత్రి వేళల్లో తవ్వకాలు జరుపుతున్న వాటిని, అలాగే ఆయా ప్రాంతాల్లోని రోడ్లపై నిలిపివేసిన టిప్పర్లు, ట్రాక్టర్లు, జెసిబిలను కూడా తీసుకొచ్చి స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించి చలానా విధిస్తారు. దీంతో ఆ మండల అధికారికి తెలియకుండా ఒక్క పని కూడా జరగదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆయన అనుమతులతోనే యదేచ్ఛగా గత పక్షం రోజుల నుంచి ఈ తతంగం జరుగుతున్న వాటి వైపు ఎవరు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సదరు అధికారులపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. దీనిపై తాసిల్దార్ ఆర్.రాంబాబును వివరణ కోరగా ఆయా గ్రామాల్లోని వీఆర్వోలను పంపించి విచారిస్తామన్నారు. బుసక, చేపల చెరువుల తవ్వకాలు వాస్తవమని తేలితే వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.



మౌలిక వసతులు కల్పించాలని వినతి

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్: మచిలీపట్నంలోని కృష్ణా విశ్వవిద్యాలయం విద్యార్థుల సమస్యలు, హాస్టల్ బిల్డింగ్, రోడ్ల నిర్మాణం మరియు మౌలిక వసతులు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కృష్ణా యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణికి వినతి పత్రం ఇచ్చారు. అలాగే విద్యార్థులకు సప్లిమెంటరీ ఫీజుల పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు వి.కీర్తి, సహాయ కార్యదర్శి ఎస్. సమీర్, కమిటీ సభ్యులు సాయి పాల్గొన్నారు.

అమూల్య కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-చల్లపల్లి: చిన్నపిల్లల్లో గుండె జబ్బుల నివారణకు పాఠశాలల స్థాయిలో ప్రతి సంవత్సరం ముందస్తు నిర్ధారణ పరీక్షలు చేయాలని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల గుండెపోటుతో అకస్మికంగా మరణించిన



కొమ్ముకూరి అమూల్య కుటుంబసభ్యులను సురేష్‌బాబు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గుండెపోటుతో పదేళ్ల చిన్నారి మరణించటం అత్యంత బాధాకరమన్నారు. గుండెజబ్బుల నివారణ, గుండె ఆరోగ్యంపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.

విద్యార్థినికి అభినందన

ప్రజాశక్తి-ఉయ్యూరు: ఏజీఅండ్ ఎస్ఎస్ కళాశాల ద్వితీయ సంవత్సర విద్యార్థిని వెంపటి అఖిల రూ.12.5 లక్షల వార్షిక వేతనంతో బహుళ ఐటీకంపెనీ ఒరాకిల్లో ఉద్యోగానికి ఎంపికైంది. ఆన్లైన్ విధానం ఎంపికలో విశేష ప్రతిభ కనపరచి మంచి ప్యాకేజీతో



ఉద్యోగం సాధించ డం పట్ల కళాశాల యాజమాన్యం, ప్రత్యేక అధికారి కె.సత్యనా రాయణ, ఉపాధి శిక్షణ అధికారి టి.నాగప్రసాదావు, అధ్యాపకులు అఖిలను అభినందించారు.

సొసైటీలో డిపాజిట్ సొమ్ము ఇప్పించాలి

ప్రజాశక్తి-గన్నవరం: మండలంలోని సహకార సొసైటీలో రైతులు డిపాజిట్ చేసిన సొమ్మును ఇచ్చేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి సూరగాని సాంబశివరావు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత సొసైటీ అధ్యక్షులు తమ పదవులకు రాజీనామా చేశారన్నారు. సొసైటీల్లో డిపాజిట్ బాండ్ల కాలపరిమితి పూర్తయిన వారికి సొమ్ము వెంటనే ఇవ్వాల్సి ఉందన్నారు. అధ్యక్షులు లేని కారణంగా సొమ్ము ఇవ్వడానికి సొసైటీ కార్యదర్శులు ముందుకు రావడంలేదని చెప్పారు. బాండులు మెచ్యూర్ అయిన సొమ్ము రాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ సీజన్ కావడంతో రైతులకు పెట్టుబడులు అవసరమయ్యాయని, సహకార సొసైటీలో సొమ్ము ఇస్తే వ్యవసాయ పనులు చేసుకుంటారని చెప్పారు. గత 15 రోజుల నుంచి సొసైటీలో ఈ సమస్య ఉందన్నారు. రైతులు లక్ష నుంచి 2 లక్షల వరకు డిపాజిట్ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని రైతుల సమస్య తీర్చాలని కోరారు.

28న దేవాలయ భూములకు కౌలు వేలం

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం మండలం ముస్తాబాద గ్రామంలో శ్రీ అంజనేయ స్వామి దేవస్థానానికి చెందిన 17.04 ఎకరాలు, వెదురుపావులూరులోని శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానానికి చెందిన 8.89 ఎకరాలు, శ్రీ విశ్వేశ్వర స్వామివారి దేవస్థానము భూములు 9.09 ఎకరాలు, పురుషోత్తపట్నంలోని శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం భూములు 5.79 ఎకరాలకు, చంద్రశేఖర స్వామి దేవస్థానం భూమి 4.23 ఎకరాలకు కౌలు వేలం పాట ఈ నెల 28వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఇఒ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. ఈ కౌలు మూడేళ్ల పాటు కొనసాగుతుందని పేర్కొన్నారు.

టిడిపి కార్యకర్తలకు మంత్రి పరామర్శ



చికిత్స పొందుతున్న వారిని పరామర్శిస్తున్న మంత్రి రవీంద్ర

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

మచిలీపట్నం బలరామునిపేటలో వైసీపీ నాయకుల దాడిలో గాయపడిన టిడిపి కార్యకర్తలను మంత్రి కొల్లు రవీంద్ర మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మచిలీపట్నం నియోజకవర్గంలో ఎన్నికల ముందు అప్పటి అధికార పార్టీ ఎమ్మెల్యే పేర్ని వెంకటరామయ్య అతని కుమారుడు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మొదలైన అల్లర్లు, దాడులు నేటికీ కొనసాగుతూ ఉన్నాయన్నారు. వైసిపి నాయకులు దాడిలో గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దాడి చేసిన వారిపై కఠిన శిక్షలు ఎందుకు నమోదు చేయట్లేదో పోలీసు వారు చెప్పాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఎస్‌పిని కోరామన్నారు. వైసిపి ప్రభుత్వంలో గంజాయి విచ్చలవిడిగా లభ్యమవ్వడంతో యువత అంతా దానికి బానిసై ఇటువంటి అల్లర్లకు పాల్పడుతున్నారని, ఇకపై చూస్తూ ఊరుకునేది లేదని గంజాయి నియంత్రణకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి పూర్తిగా నియంత్రిస్తామన్నారు. వైసిపి అనుకూలంగా వ్యవహరిస్తున్న పోలీస్ అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జి బండి రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎం వి.బాబాప్రసాద్, కార్పొరేటర్ దేవరపల్లి అనిత పాల్గొన్నారు.

'విమానాశ్రయ బాధిత రైతులకు న్యాయం చేయాలి'

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం విమానాశ్రయ విస్తరణలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వంతో చర్చించి త్వరలోనే ఆ దిశగా చర్యలు చేపడతామని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు రైతులకు హామీ ఇచ్చారు. అజ్జంపూడి, గన్నవరం, బుద్ధవరం తదితర గ్రామాల నుండి విమానాశ్రయ విస్తరణ వల్ల భూములు కోల్పోయిన రైతులు మంగళవారం ఎమ్మెల్యేను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గన్నవరం విమానాశ్రయాన్ని అంతర్జాతీయంగా అభివద్ధి చేసేందుకు 2014-19 మధ్య టిడిపి ప్రభుత్వం గన్నవరం చుట్టుపక్కల గ్రామాల్లో విమానాశ్రయానికి ఆనుకుని దాదాపు 730 ఎకరాలు సమీకరించిందన్నారు. విమానాశ్రయం అభివృద్ధికి ఇచ్చే భూములకు బదులు రాజధాని అమరావతిలో స్థలాలు కేటాయిస్తామన్న ప్రభుత్వ హామీతో భూములిచ్చామని తెలిపారు. అమరావతి రైతుల తరహాలోనే కౌలు ఇచ్చి 1450 గజాల స్థలాన్ని అమరావతిలో ఇచ్చేందుకు ఒప్పందం కుదిరిందన్నారు. ప్రభుత్వం మారడంతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం సకాలంలో కౌలు డబ్బులు రైతులకు అందజేయలేదన్నారు. రాజధానిలో భూములు కొందరికే రిజిస్ట్రేషన్ కావడం, ఇచ్చినవి ఎక్కడో స్పష్టత లేకపోవటం, రాజధాని మార్పు ప్రకటన వంటి అంశాలు భూ త్యాగం చేసిన అన్నదాతలను ఆందోళనకు గురి చేశాయన్నారు. అటు సరైన పరిహారం అందక, ఇటు ఉన్న భూమిపై అధికారాన్ని కోల్పోయి ఆందోళన చెందుతున్నామన్నారు. దీనిపై వెంకట్రావు స్పందిస్తూ ఆర్అండ్ఆర్ ప్యాకేజీ తదితర హామీలపై జిల్లా కలెక్టర్‌తో చర్చించి త్వరలోనే భూములు కోల్పోయిన వారందరికీ న్యాయం చేస్తామని హామీనిచ్చారు.



యార్లగడ్డకు వినతిపత్రం ఇస్తున్న రైతులు



కౌతవరంలో 'నేను బడికి పోతా'

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: బడిఈడు పిల్లలను బడుల్లో చేర్పించాలని కోరుతూ కౌతవరంలో అవగాహన సదస్సు, ర్యాలీ కార్యక్రమాలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఓ ఒ.రామకృష్ణ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు ప్రతి ఒక్కరూ పాఠశాలల్లో ఉండేలా జూన్ 12 నుండి నెల రోజుల పాటు ఏర్పాటు చేసిన 'నేను బడికి పోతా' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఎఎంఒఆర్ శ్యాంసుందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న సంక్షేమ పథకాల గురించి తల్లిదండ్రులు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ ఎఎంఒ జి.సీతా మహాలక్ష్మి, ఎంఇఒ-1, 2 జగన్ మోహనరావు, జి.గోపాలరావు, ప్రధానోపాధ్యాయులు ఖమ్రున్నిస, యస్.హరికృష్ణ పాల్గొన్నారు.

ప్రజా నాయకుడు ప్రభాకరరావు



విస్సన్నపేటలో ప్రభాకర్‌రావు చిత్రపటానికి నివాళులు



తిరువూరులో మాట్లాడుతున్న నాగేశ్వరరెడ్డి

ప్రజాశక్తి - తిరువూరు, విస్సన్నపేట : శ్రమ జీవుల అభ్యున్నతికి కడవరకు పాటుపడిన ప్రజా నాయకుడు మర్సకట్ల ప్రభాకరరావు అని సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు సానికొమ్ము నాగేశ్వరరెడ్డి అన్నారు. సిపిఎం సీనియర్ నాయకుడు ప్రభాకరరావు ప్రథమ వర్ధంతి తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పంతంగి శ్రీనివాసరావు అధ్యక్షతన మంగళవారం జరిగింది. ముందుగా ప్రభాకరరావు చిత్రపటానికి సిపిఎం సీనియర్ కార్యకర్త మాచిబోయిన లక్ష్మినారాయణ పూలమాలవేసి పార్టీ సభ్యులతో కలిసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ప్రజా ఉద్యమాలను పుణికి పుచ్చు కున్న ప్రభాకరరావు ప్రజా ప్రతినిధిగా జిల్లా పరిషత్ లో ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేశారని చెప్పారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేకల నాగేంద్ర ప్రసాద్, మండల కార్యదర్శి సాంబారు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్ని ఒడి దుడుకులు వచ్చినా ప్రజా ఉద్యమాలలో వెనుకడుగు వేయకుండా చివరివరకు తను నమ్మిన సిద్ధాంతాన్ని ప్రభాకరరావు వీడలేదన్నారు.

ప్రభాకరరావుకు నివాళి

విస్సన్నపేట మండలం తాతకుంట్ల గ్రామ సిపిఎం శాఖ ఆధ్వర్యంలో ప్రభాకర్‌రావు వర్ధంతి నిర్వహించారు. మండల కార్యదర్శి నాగరాజు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం విస్సన్నపేట పట్టణ కార్యదర్శి మేకల జ్ఞానరత్నం మండల కమిటీ సభ్యులు గద్దల రామకృష్ణ చాపలమడుగు సంజీవరావు పాల్గొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభాకర్ రావు వర్ధంతి జరిగింది. ఆయన చిత్రపటానికి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పానం ఆనందరావు పూలమాల వేసి నివాళులర్పించారు. సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ అనేక పోరాటాలు నిర్వహించి ప్రజల మన్నలు పొందారన్నారు. ఈకార్యక్రమంలో సంఘ నాయకులు పులిబళ్ళ ఏడుకొండలు చిట్టిబాబు, సత్యవతి పాల్గొన్నారు.



నిల్వ ఉన్న నీటిని తొలగిస్తున్న దృశ్యం

గుంతల్లో నీటి నిల్వలను నివారించాలి

ప్రజాశక్తి - గంపలగూడెం : గృహ పరిసర ప్రాంతాల్లో నీటిని నిల్వ ఉంచడం వల్ల దోమలు ప్రబలుతాయని గాదెవారి గూడెం గ్రామ సర్పంచ్ చెన్నా శ్రీనివాసరావు తెలిపారు. సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా ఆరోగ్య సిబ్బందితో మంగళవారం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడక్కడ ఉన్న నీటి నిల్వలు తొలగింపు పనులు చేపట్టారు. నీటి నిల్వలు లేకుండా చూస్కోవాలని లేకుంటే దోమలు పెరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

ప్రజాశక్తి - వీరులపాడు : మండలంలోని జుజ్జూ జరు గ్రామంలో మంగళవారం శానిటైజింగ్ పనులు చేపట్టారు. డయేరియా కేసులు నమోదవుతున్న నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామ సర్పంచ్ రామావతు కోటి ఆధ్వర్యంలో ఈ పనులు చేపట్టారు. జుజ్జూరు గ్రామ పంచాయితీ పరిధిలోని రంగాపురం గ్రామంలో వాటర్ ట్యాంక్ శుభ్రం చేసి జుజ్జూరులో మురుగు కాల్వల్లో, అపరిశుభ్రంగా ఉన్న చోట బ్లీచింగ్ చల్లిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యాధులు సోకే ప్రమాదం ఉందని ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్లపై చెత్త వేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గృహాల్లో నీరు నిల్వ లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

పంచాయతీ కార్యదర్శుల నియామకం

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలో ఉన్న గ్రామపంచాయతీలకు కార్యదర్శులను నియమించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి భరద్వాజ్ తెలిపారు. వత్సవాయి, పాలంపల్లి, భీమవరం గ్రామాలకు ఎస్.కె ఇమాం సాహెబ్, ఆలూరుపాడు డి.అలివేలమ్మ, చిన్న మోదుగు పల్లి ఎం.సురేష్, చిట్యాల కె.రాఘవరెడ్డి, డబ్బాకుపల్లి డి.రంగారావు, మంగోల్లు, ఖమ్మంపాడు, గోపినేనిపాలెం, ఎస్కే మస్తాన్‌వలి, ఇందుకుపల్లి బి.వీరబాబు, వేముల నర్వ, తాళ్లూరు, మక్కపేట, మాచినేని పాలెం, కాకరవాయి, గ్రామాలకు జి.భాను బాబు, కన్నెవీడు వై.పద్మ, లింగాల వై.రేనా, పెద్ద మోదుగు పల్లి బి.శ్రీనివాసరావు, పెండ్యాలవారిగూడెం బి.సురేష్ బాబు, పోచవరం డి.లెనిన్, రామచంద్రపురం సత్యనారాయణ, సింగవరం ఎస్‌కె సెల్లార్ షరీఫ్, వేమవరం సిహెచ్.జ్యోతిలను నియమించినట్లు ఎంపిడిఒ తెలిపారు.



అంగన్వాడీలో గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి - చందర్లపాడు : నందిగామ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని చందర్లపాడు అంగన్వాడీ ప్రీ ప్రైమరీ స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. సిడిపిఒ భాగ్య రేణుక ఆధ్వర్యంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. గ్రామంలో 163, 164 అంగన్వాడీ సెంటర్లో విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగైదు సంవత్సరాల వయసు కలిగిన పిల్లలు అంగన్వాడీ కేంద్రాల్లో విద్యనభ్యసించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన ప్రకారం ఆరో సంవత్సరం వయసు కలిగిన పిల్లలను సమీపంలోని బీసీ ఎంపీపీ పాఠశాలలో ఎస్టి ఎంపిపి పాఠశాలలో చేర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్రీలత, అంగన్వాడీ టీచర్స్ పరస నిర్మల, కల్లూరి పద్మ, హెల్పర్స్ విద్యార్థుల తల్లిదండ్రులు బిసి పాఠశాల హెచ్‌ఎం సత్యనారాయణ, రామారావు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

పారిశుధ్య పనులు చేపట్టాలి

ప్రజాశక్తి - వీరులపాడు : మండలంలో సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రజాపరిషత్ అధికారి శివపార్వతి అన్నారు. మంగళవారం జుజ్జూరు గ్రామంలో మండల రెవెన్యూ కార్యాలయంలో మండల అధికారులు, అల్లూరు వీర్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో పారిశ్రాధ్య పనులు పెద్ద ఎత్తున చేపట్టాలని డ్రెయినేజీల్లో మురుగునీరు నిలువ లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వైద్య అధికారులు గ్రామాల్లో ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా అవగాహన కల్పించాలన్నారు. తాగునీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు వాటర్ ట్యాంకులు, పైప్‌లైన్లు శుభ్రం చేయాలని సూచించారు. ఆయా గ్రామ పంచాయతీల్లో కార్యదర్శులు గ్రామ సచివాలయం సిబ్బంది ఆరోగ్య కేంద్రాల సిబ్బంది సమన్వయంగా ఎప్పటికప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అధికారులతో చర్చించారు. ప్రజలను డయేరియా, మలేరియా వంటివాటికి గురి కాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేయాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ రాజా కుమార్, వైద్యాధికారులు మండల విస్తీర్ణ అధికారి ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో సూచనలు చేస్తున్న శివపార్వతి



పనులు పరిశీలించిన నాయకులు

ఆలయ పునర్నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని పాలేటి తీరంలో గల అతి ప్రాచీనమైన అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయం (మఠం శివాలయం) పునర్నిర్మాణ పనులను మంగళవారం టిడిపి యువ నాయకులు శ్రీరాం ధనుంజయ (చినబాబు) పరిశీలించారు. బాల మందిరంలో స్వామివారిని శ్రీరాం చినబాబు, ఆర్యవైశ్య ప్రముఖులు పద్మనాభుని కుటుంబరావు దర్శించుకున్నారు. అనంతరం మఠం శివాలయం ప్రైవేట్ కమిటీ సభ్యులతో యాత్రికులతో కలిసి నిర్మాణంలో ఉన్న పనులు పరిశీలించి ఆలయ నిర్మాణ ప్లాను వివరాలను అడిగి తెలుసుకున్నారు.

స్కూల్ బ్యాగ్‌లు, పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని ఆరో వార్డులో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు స్కూల్ బ్యాగ్, పుస్తకాలను మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐదవ వార్డు కౌన్సిలర్ వట్టెం మనోహర్, రెండో వార్డ్ కౌన్సిలర్ కొలగానే రాము, కోఆప్షన్ సభ్యులు ఖాదర్ బాబు, దుర్గగుడి మాజీ పాలకమండలి సభ్యులు భాస్కర్ మరియు స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేస్తున్న ప్రభాకర్

ఖరీఫ్ రైతులకు ఆదిలోనే హంసపాదు

వర్షాలు లేకపోవడంతో రైతుల్లో ఆందోళన



ప్రజాశక్తి - వీరులపాడు : మండలంలో విత్తనం నాటిన ఖరీఫ్ రైతులు వర్షం కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. మండలంలో పలు గ్రామాల్లో చిరుజల్లులు తప్ప ఇప్పటివరకు పెద్ద వర్షం పడలేదు. రైతులు ఆ చిరుజల్లులతోనే మొక్కజొన్న, పత్తి మొదలగు పంటలు పెద్ద ఎత్తున సాగు చేశారు. రైతులు విత్తనం నాటి 25 రోజులవుతున్నా వర్షం జాడ కనిపించకపోవడంతో రైతుల్లో ఆందోళన గురవుతున్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు ఈ సంవత్సరం వర్షాలు సకాలంలో కురుస్తాయని సమాచార సంస్థల ద్వారా తెలిపారు. వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనల మేరకు గ్రామీణ ప్రాంతంలో రైతులు పంట పొలాలను పెద్ద ఎత్తున ఖర్చుపెట్టి విత్తనాలు నాటారు. రుతుపవనాలు వచ్చాయని చెబుతున్న అధికారులు వర్షాలు జాడ కనిపించకపోవడంతో రైతులకు ఏ రకమైన భరోసా కల్పిస్తారని రైతులంటున్నారు. అక్కడక్కడ కొద్దిసేపు వర్షం కురిసి ముఖం చాటేస్తుంది. విత్తనం నాటిన రైతులు వర్షం కోసం ఎదురుచూస్తున్నారు. ఎక్కడ చూద్దాం అన్నా చుక్క నీరు లేకపోవడంతో చెరువులు భూములు ఎడారిలా తలపిస్తున్నాయి. ఖరీఫ్‌లో పంటలు సాగు చేసే రైతులు మొక్కజొన్న విత్తనం కోసం నానా అవస్థలు పడ్డారు. గతంలో 1,200 అమ్మిన మొక్కజొన్న విత్తనాలు ఈ సంవత్సర కాలంలో 2వేల వరకు వ్యాపారస్తులు రైతుల వద్ద నుంచి వసూలు చేశారు. పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడంతో ఈ వ్యవసాయ ఖర్చులు బాగా పెరిగాయి.

జుజ్జూరులో పూడ్చిన చెరువును పూడిక తీసి ఆయకట్టు రైతులకు సాగునీరందించాలని రైతు సంఘాలు ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాయి. గతంలో పేదలకు ఇళ్ల నివాస స్థలాలు కేటాయించడం కోసం ఏడు ఎకరాలు చెరువును పూడ్చారు. నూతనంగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం పూడ్చిన చెరువును రైతులకు సాగునీరందించేందుకు వాడుకలోకి తేవాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

గురుకుల పాఠశాలలో 27న ప్రవేశ పరీక్ష



ప్రజాశక్తి - ఎ.కొండూరు : ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరు మండలం కృష్ణారావు పాలెం గ్రామంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల బాలుర ఆశ్రమ పాఠశాలలో 6 నుంచి 9 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఖాళీ సీట్ల భర్తీకి ఈనెల 27 న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ కె.సిద్ధయ్య మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 6వ తరగతికి బిసి.సి, ఎస్సీ-6, బిసి-2, ఓసి-1, 7వ తరగతికి సంబంధించి ఎస్టి-2, బిసి-1, 8వ తరగతికి బిసి-2, ఓసి-1, 9వ తరగతికి బిసి-1, ఖాళీలు ఉన్నాయని ప్రిన్సిపల్ సిద్దయ్య తెలిపారు. ఈ నెల 27వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని మెరిట్, రిజర్వేషన్ ఆధారంగా ఖాళీ సీట్లను భర్తీ చేస్తామని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు వినియోగించుకోవాలని ప్రిన్సిపల్ సిద్ధయ్య తెలిపారు.

వైసిపి ప్రజాప్రతినిధుల జాడేదీ?

- 'మీకోసం' కార్యక్రమానికి మేయర్ దూరం
- మంత్రి కార్యక్రమంలోనూ కనబడని కార్పొరేటర్లు

ప్రజాశక్తి-విజయవాడ: నగరపాలక సంస్థ పరిధిలో సోమవారం పలు కార్యక్రమాలు జరిగాయి. ప్రత్యేకించి రెండు కార్యక్రమాలను ప్రస్థావించక తప్పదు. గతంలో నిర్వహించిన స్పందన కార్యక్రమం స్థానంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక (మీ కోసం) కార్యక్రమంతో పాటు రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని రెల్లీస్ కాలనీలో పర్యటించారు. నగరపాలక సంస్థ కౌన్సిల్‌లో ప్రస్తుతం అధికారపక్షంగా ఉన్న వైసిపికి చెందిన మేయర్, ఆ పార్టీ కార్పొరేటర్లు ఈ కార్యక్రమాల్లో ఎక్కడా కనిపించలేదు. సమస్యల పరిష్కారం కోసం జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి నగర మేయర్ దూరంగా ఉన్నారు. గత ప్రభుత్వం కాలంలో నిర్వహించిన 'స్పందన' కార్యక్రమానికి మేయర్ అధ్యక్షత వహించి నగర కమిషనర్, ఇతర విభాగాల ఉన్నతాధికారులతో నిర్వహించే వారు. ప్రతి సోమవారం జరిగే ఈ కార్యక్రమంలో మేయర్ క్రమం తప్పకుండా పాల్గొనేవారు. రాజకీయాలకతీతంగా స్పందన కార్యక్రమాన్ని అధికారులు మాత్రమే నిర్వహించాల్సింది పోయి, మేయర్ హాజరవ్వడం సరైన విధానం కాదని ఆనాడు ఆమెపై విపక్షాలు, మీడియా నుంచి తీవ్రమైన విమర్శలు ఎదురయ్యాయి. ప్రభుత్వ నిబంధనలు, స్పందన కార్యక్రమం రూల్స్‌పై అంతగా అవగాహన లేకపోయినా ఆయా పక్షాల నుంచి ఎదురవుతున్న విమర్శలను సైతం లెక్కచేయకుండా మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ అండదండలతో స్పందన కార్యక్రమం చివరి వరకు మేయర్ పాల్గొనేవారు. తూర్పు నియోజకవర్గంలో విఎంసి ఆధ్వర్యంలో ఏ కార్యక్రమం నిర్వహించినా స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న గద్దె రామమోహన్‌రావును ఏ ఒక్క కార్యక్రమంలో కూడా పాల్గొనివ్వలేదు. ఎమ్మెల్యే కాకపోయినా వైసిపి నియోజకవర్గం ఇన్‌ఛార్జిగా వ్యవహరించిన దేవినేని అవినాష్ అన్నీ తానే అన్నట్లుగా వ్యవహరించి నిర్వహించిన సందర్భాలు కోకొల్లలు. టిడిపి కార్పొరేటర్ల డివిజన్లలో జరిగే కార్యక్రమాలను సైతం నగర మేయర్, డిప్యూటీ మేయర్‌తో కలిసి దేవినేని అవినాష్ నిర్వహిస్తుండే వారు. స్థానిక ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌రావు, టిడిపి కార్పొరేటర్ల అవసరం, వారి ప్రాధాన్యత ఎక్కడా కనిపించేది కాదు. ఒక వేళ వారిని మొక్కుబడిగా ఆహ్వానాలు పంపించినా చివరకు వైసిపి కార్యక్రమంగా జరుగుతూ వస్తుండేది. విజయవాడ నగరపాలక సంస్థలో వైసిపి కార్పొరేటర్ల బలం అత్యధికంగా 49 ఉంది. అలాగే టిడిపి బలం కేవలం 13 మంది మాత్రమే ఉన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో చోటుచేసుకున్న రాజకీయ మార్పుల నేపథ్యంలో మూడు నియోజకవర్గాల్లో కూటమి ఎమ్మెల్యేలు గెలుపొందడంతో కథ అడ్డం తిరిగింది. కౌన్సిల్‌లో అధికార వైసిపి పరిస్థితి ఏమి చేయాలో పాలుపోని వైనంగా తయారైంది. ప్రస్తుత పరిస్థితుల్లో వైసిపిలోనే కొనసాగుదామా లేక అవసరాల రీత్యా టిడిపి, ఇతర పార్టీల్లోకి మారుదామా అనే డోలాయమానంలో వైసిపి కార్పొరేటర్లు కొట్టుమిట్టాడుతున్నారని తెలిసింది. దీనిపై విఎంసిలో పెద్దఎత్తుర చర్చ నడుస్తుంది.



నీటి సమస్యను తీర్చండి : కొల్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): రాష్ట్ర సచివాలయంలో జరిగిన సమావేశంలో మచిలీపట్నంలో ప్రస్తుతం ఉన్న నీటి సమస్య పరిష్కారానికి తక్షణమే నీటిని విడుదల చేయాలని మైన్స్ జియాలజీ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మంగళవారం ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును కలిసి వివరించారు. తక్షణమే నీటిని విడుదల చేసి తాగునీటి సమస్య లేకుండా చూడాలని కోరారు. ఈ సమావేశంలో హౌసింగ్ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఉన్నారు.

27న ట్రాఫిక్ మళ్లింపు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఈనెల 27న ఈనాడు అధినేత రామోజీరావు సంస్మరణ కార్యక్రమం తాడిగడప వంద అడుగుల రోడ్డులోని అనుమోలు గార్డెన్స్‌లో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి సిఎం నారా చంద్రబాబునాయుడు, ఇతర ప్రముఖులు హాజరుకానున్న క్రమంలో తాడిగడప పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి తెలిపారు. మచిలీపట్నం నుండి విజయవాడ వైపు ప్రయాణించే భారీ వాహనాలు 27వ తేదీ మధ్యాహ్నం 02:00 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు కంకిపాడు వద్ద పూర్తిగా నిలిపి వేయడం జరుగుతుందన్నారు. అలాగే విజయవాడ వైపు పయనించే సాధారణ ట్రాఫిక్‌ను పెనమలూరు నుండి కష్ణానది కరకట్ట మీదుగా స్క్రూ బ్రిడ్జి వరకు మళ్లించడం జరిగిందన్నారు. అలాగే విజయవాడ వైపు నుండి మచిలీపట్నం వెళ్లే వాహనాలను స్క్రూ బ్రిడ్జి దగ్గర నుండి విజయవాడ - అవనిగడ్డ కరకట్ట మీదకు మళ్లించడం జరుగుతుందన్నారు. తాడిగడప వంద అడుగుల రోడ్డును 27వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల నుండి పూర్తిగా మూసివేయడం జరుగుతుందని దానికి బదులుగా నిడమానూరు పోరంకి రోడ్డును వినియోగించడం జరుగుతుందన్నారు. ఏలూరు హైవే నుండి మచిలీపట్నం వెళ్లే సాధారణ ట్రాఫిక్ ఎనికేపాడు కటింగ్ నుండి నారాయణపురం కాలనీ మీదుగా పోరంకి వద్ద మచిలీపట్నం హైవే మీదికి మళ్లించడం జరుగుతుందన్నారు. పైన తెలిపిన ట్రాఫిక్ మళ్లింపును ప్రజలందరూ దృష్టిలో ఉంచుకొని మీ యొక్క ప్రయాణాలు కొనసాగించాలని అలాగే పోలీసు వారికి సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

'గ్రామీణ వైద్యులు ప్రజాభిమానాన్ని పొందాలి'

ప్రజాశక్తి-గన్నవరం: నూతనంగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వానికి గ్రామీణ వైద్యుల తరుపున అభినందనలు తెలియజేస్తున్నట్లు గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఫెడరేషన్ పొలిట్ బ్యూరో సభ్యులు బి.వెంకటరాజు సభలో ప్రకటించారు. హనుమాన్ జంక్షన్ విజయవాడ రోడ్ ఉన్న వంగలవారి కళ్యాణ మండపంలో జరిగిన హనుమాన్ జంక్షన్ ఏరియా సర్వసభ్య సమావేశంలో సభ్యులనుద్ధేశించి మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు ప్రజలకు కేవలం ప్రాథమిక వైద్యసేవలు మాత్రమే చేస్తూ ప్రజాభిమానంతో పాటు ప్రజాప్రతినిధుల, ప్రభుత్వాధికారుల మన్నలు కూడా పొందవలసిన ఆవశ్యకతను సభ్యులకు వివరించారు. క్రమశిక్షణ, కర్తవ్యదీక్షలతో వృత్తిని నిర్వహించాలన్నారు. ప్రజా ప్రయోజనమే గ్రామీణ వైద్యుల ప్రథమ లక్ష్యంగా పనిచేయాలని వెంకటరాజు అన్నారు. నిరంతరం పేద మధ్యతరగతి గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ తక్షణ ప్రాథమిక వైద్యం అందించే



గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ ప్రోత్సాహం, తోడ్పాటు అవసరమని జిల్లా ప్రధాన కార్యదర్శి నెల్లి రాంబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు నందూరి ఉమాశంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ నరసరాజు, జిల్లా కోశాధికారి కె.రంగారావు, జిల్లా నాయకులు ఉమామహేశ్వరరావు, హనుమాన్ జంక్షన్ ఏరియా అధ్యక్షుడు కె.నరసింహారావు, కార్యదర్శి కె.చైతన్య, కోశాధికారి సిహెచ్.ప్రతాప్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో పూరిల్లు దగ్ధం

ప్రజాశక్తి-చల్లపల్లి: స్థానిక నారాయణరావు నగర్ పరిధిలోని ఎస్టీ కాలనీలో మంగళవారం జరిగిన అగ్ని ప్రమాదంలో గరికపాటి యశోద అనే మహిళ కుటుంబం నివసించే పూరి గుడిసె అగ్నికి పూర్తిగా ఆహుతి అయింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరిగింది. మంటలు ఒక్కసారిగా ఎగసిపడి ఇల్లు పూర్తిగా కాలిపోయింది. పక్కన ఉన్న కుంభా నాగేశ్వరమ్మ ఇంటికి కూడా నిప్పు



అంటుకోవటం గమనించిన స్థానికులు హుటాహుటిన స్పందించి మంటలు అదుపు చేసే ప్రయత్నం చేపట్టారు. అగ్నిమాపక శాఖ వారికి సమాచారం అందించగా మొవ్వ ఫైర్ అధికారి కే.వెంకటేశ్వరరావు తమ సిబ్బందితో ఘటన స్థలికి చేరుకుని మంటలు అదుపు చేశారు. సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, పంచాయతీ ఈఓ పీవీ మాధవేంద్రరావు, వీఆర్ఓ కళ్లేపల్లి బేబీ ఘటన స్థలాన్ని పరిశీలించి బాధితులను పరామర్శించారు. ప్రమాదంలో బాధిత కుటుంబం కట్టుబట్టలతో నిలిచింది. ఇంట్లో దాచుకున్న రూ.75 వేలు నగదు, లాప్ టాప్ కాలిపోయినట్లు బాధితులు వాపోయారు. అగ్ని ప్రమాద బాధితులకు గ్రామ ఉపసర్పంచ్ ముమ్మనేని రాజకుమార్ నిత్యవసర సరుకులు బియ్యం దుప్పట్లు, నగదును బాధితురాలు యశోదకు అందజేశారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి : డిఎస్‌పి

ప్రజాశక్తి-అవనిగడ్డ: విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని అవనిగడ్డ డిఎస్పి పి మురళీధర్ సూచించారు. మంగళవారం అవనిగడ్డలోని ఎస్వీఎల్ క్రాంతి కళాశాలల లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బాదకద్రవ్యాల వాడకం నిషేధంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



పాల్గొన్న డీఎస్పీ మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు బానిసలై విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోరాదని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ నిబంధనలపై కూడా అవగాహన పెంచుకోవాలన్నారు. లైసెన్స్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపకూడదని అతివేగంగా వాహనాలు నడపకూడదని తెలిపారు. చట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడిన అసాంఘిక కార్యకలాపాలలో భాగస్వాములైన భవిష్యత్తులో నేరస్తులుగా మిగిలిపోతారని జీవితాన్ని కోల్పోతారన్నారు. అందువల్ల క్రమశిక్షణ కలిగిన జీవితాన్ని నైతిక విలువలతో కూడిన జీవితాన్ని గడపడం ద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోగలుగుతారని డీఎస్పీ తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిఐ త్రినాధ్ ఎస్సై రమేష్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్వి నాగేశ్వరరావు అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ పోస్టులు కేటాయించాలని వినతి

ప్రజాశక్తి-అవనిగడ్డ: ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీలో తమ జిల్లాలు శ్రీకాకుళం నెల్లూరు ప్రకాశం అనంతపురం జిల్లాలకు కూడా 500 చొప్పున ఉపాధ్యాయ ఉద్యోగాలు కేటాయించాలని ఆ జిల్లాలకు చెందిన డీఎస్సీ అభ్యర్థులు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తనయుడు మండలి వెంకట్రామ్‌కు వినతి పత్రం అందజేశారు. మంగళవారం సాయంత్రం ఆయా జిల్లాలకు చెందిన డి.ఎస్ సి అభ్యర్థులు బుద్ధ ప్రసాద్‌ను కలిసేందుకు వెళ్లగా ఆయన ఇంటి వద్ద లేకపోవడంతో ఆయన తనయుడు వెంకట్రాముకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కొన్ని జిల్లాలకు అత్యధిక ఉపాధ్యాయ ఉద్యోగాలు ప్రకటించారని కానీ శ్రీకాకుళం జిల్లాకు 144 నెల్లూరుకు 104 ప్రకాశం జిల్లాకు 124 అనంతపురం జిల్లాకు 153 ఉద్యోగాలు కేటాయిస్తున్నట్లు మాత్రమే తెలిపారని అన్నారు. తమ జిల్లాల్లో కూడా డీఎస్సీ అభ్యర్థులు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తమ పట్ల సానుకూల నిర్ణయం తీసుకునేలా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దష్టికి తీసుకువెళ్లాలని వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు.

అంగన్‌వాడీల్లో గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి-ఘంటసాల: అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు కార్పోరేట్ స్థాయి విద్య నందించడం జరుగుతుందని ఐసీడీఎస్ సూపర్ వైజర్ డి. మేరీ అన్నారు. ఘంటసాల మండలం కొత్తపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శ్రీకాకుళం సెక్టార్ పరిధిలోని ఘంటసాలపాలెం, కొత్తపల్లి, తాడేపల్లి గ్రామాలకు చెందిన అంగన్వాడీ కేంద్రాల్లోని



చిన్నారులకు గ్రాడ్యూయేషన్ డే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ మేరీ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో చదివే చిన్నారులకు ఆరోగ్యవంతమైన పౌష్టికాహారం, ఆట పాటలతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తున్నారని చెప్పారు. కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా అంగన్వాడీ కార్యకర్తలు విద్యా బోధన చేస్తారన్నారు. ఆయా అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని గర్భిణీ, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ చేస్తారని చెప్పారు. కావునా ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో జాయిన్ చేయాలని కోరారు. అనంతరం చిన్నారులకు గ్రాడ్యూయేషన్ నిర్వహించి ఎంపీపీ స్కూల్లో జాయిన్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొర్రెపాటి శాంతకుమారి, పాఠశాల హెచ్ఎం కోట స్వరూప, టీచర్ మండవ నందిని, ఆయా గ్రామాల అంగన్వాడీ కార్యకర్తలు,




ఆయాలు, ఆశా కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

పమిడిముక్కల: అంగన్వాడి విద్యార్థులు ఆటలతో పాటు చదువులో కూడా నైపుణ్యం సాధించాలని అంగన్వాడి సూపర్వైజర్ ఝాన్సీ రాణి అన్నారు. మంగళవారం కోడూరు గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం విద్యార్థులు తీసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శివకుమార్, ఆశాలత, హేమలత, పద్మ, ఉమా, వర కుమారి తదితరులు పాల్గొన్నారు.

లోకేష్‌కు వైవిబి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-ఉయ్యూరు: రాష్ట్ర మానవ వనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి సోమవారం మెగా డీఎస్సీ ఫైలుపై తొలిసంతకం చేసిన నారా లోకేష్‌కు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ సచివాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిందని, విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నారా లోకేష్ విద్యావ్యవస్థ లో సమూల మార్పులు తీసుకువచ్చి ప్రతిపేద, బడుగు, బలహీన వర్గాలకు నాణ్యమైన విద్య అందించి విద్యాశాఖకు మంచి గుర్తింపు తీసుకువస్తారని ఆకాంక్షించారు.



గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - భవానీపురం : విజయవాడ పశ్చిమ నియోజకవర్గం భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని హెడ్ వాటర్ వర్క్స్ ప్రాంతం వద్ద కృష్ణానదిలో మగ వ్యక్తి మృతిచెంది వుండటంపై పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు హెడ్ వాటర్ వర్క్స్ ప్రాంతం కృష్ణానది వద్ద సుమారుగా (60) సంవత్సరాల కలిగిన వృద్ధుడు మృతిచెంది వున్నాడు. ఇతని ఒంటిపై తెల్లటి లాల్చి, తెల్లటి పంచి ధరించి వున్నాడు. పరిస్థితిని స్థానికులు గమనించి మంగళవారం భవానిపురం పోలీసులకి సమాచారం అందించగా సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని చేరుకొని చుట్టుపక్కల వారిని విచారించారు. ఇతను ఎవరో తెలియదని చెప్పడంతో మృతదేహాన్ని గవర్నమెంట్ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. భవానీపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే భవానీపురం పోలీసులకు తెలియజేయాలని వారు కోరారు.



సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

అంటు వ్యాధులపై సర్వే

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా గ్రామాల్లో అంటు వ్యాధుల సర్వే నిర్వహించనున్నట్లు ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సయ్యద్ ఫర్హీన్ తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా, వర్షాకాలం ప్రారంభంలో జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో డయేరియా కేసులు నమోదవుతున్న పరిస్థితుల్లో ఈ సర్వే చేయనున్నట్లు వివరించారు. మండలంలో ముందు జాగ్రత్తగా జ్వర పీడితులు గానీ డయేరియా బాధితులు గాని ఎవరైనా ఉన్నారా అని ఇంటింటికి తిరిగి ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, గ్రామ సిహెచ్‌ఒల ద్వారా అన్ని గ్రామాల్లో అంటు వ్యాధులపై సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు. గుంటుపల్లి మొదలుకొని దాములూరు వరకు అన్ని గ్రామాల్లో సర్వే నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ సర్వేతో పాటు అంటు వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామన్నారు. ప్రజలందరూ కూడా సిబ్బందికి సహకరించ వలసినదిగా విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ ఈ సీజన్లో వేడివేడి ఆహార పదార్థాలు మాత్రమే తీసుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని గానీ, ఫిల్టర్ చేసిన నీటిని గానీ తాగాలని సూచించారు. దోమలు పెరిగే కాలం కాబట్టి దోమతెరలు వాడాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు.

న్యాయం చేయాలని ఆందోళన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : నవయుగ కంపెనీలో ఎలక్ట్రిషన్‌గా పనిచేస్తూ అనుమానాస్పదంగా మృతి చెందిన సాకా వీరేంద్ర (21)కు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులతో కలిసి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఇబ్రహీంపట్నం విటిపిఎస్ కూలింగ్ కెనాల్‌లో గుర్తుతెలియని మృతదేహం సోమవారం లభ్యం అయింది. కూలింగ్ కెనాల్‌లో మృతదేహం నవయుగ కంపెనీలో ఎలక్ట్రిషియన్‌గా పనిచేస్తున్న సాకా వీరేంద్రగా గుర్తించారు. మృతుని తల్లిదండ్రులు తమ బిడ్డ వీరేంద్ర నవయుగ కంపెనీ నిర్లక్ష్యం వల్లనే మృతిచెందాడంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనుమానాస్పద మృతిగా పోలీసు కేసు దర్యాప్తు చేయాలని సిఐటియు, మృతుని కుటుంబీకులు కోరుతున్నారు. నవయుగ కంపెనీ యాజమాన్యం రూ.50 లక్షల నష్టం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో కుటుంబ సభ్యులు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు. వీరేంద్ర స్వస్థలం రాజమండ్రి అని, గుంటూరు జిల్లా తుళ్లూరులో నవయుగ కంపెనీలో ఎలక్ట్రిషియన్‌గా పనిచేస్తున్నట్లు మృతుని తల్లిదండ్రులు తెలిపారు. మృతికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

సెమీ కండక్టర్ రంగంలో అద్భుత ఫలితాలు


పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాలలో వర్కుషాపు ప్రారంభం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : భారతదేశం సెమీ కండక్టర్ రంగంలో అద్భుతమైన ప్రగతిని సాధించిందని పొట్టి శ్రీరాములు చలువాది మల్లికార్జునరావు ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ సి.ఎ చిట్టా అమర్ సుధీర్ అన్నారు. పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, ఈ,సి.ఈ. విభాగం ఆధ్వర్యంలో సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రీసెర్చ్ బోర్డ్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి సౌజన్యంతో ఐదు రోజుల వర్క్‌షాప్ ఆన్ సీమాస్-మెన్స్ ఇంటిగ్రేటెడ్ సెన్సార్ టెక్నాలజీ మంగళవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల ప్రెసిడెంట్ చలువాది మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సాధిస్తున్న సాంకేతిక ఫలాలు సామాన్యులకు చేరువైనప్పుడే వాటికి సార్థకత లభిస్తుందని తెలిపారు. కళాశాల ట్రెజరర్ కె.రాఘవయ్య మాట్లాడుతూ ఆరోగ్య భద్రత, వాతావరణ వివరాల గురించి తెలిపే సెన్సార్ల వర్క్‌షాప్ నిర్వహించినందుకు అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తమ తమ రంగాల్లో వస్తున్న మార్పులను అధ్యయనం చేయాలన్నారు. దీనికి సెమీ కండక్టర్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య వ్యక్తిగా హాజరైన డాక్టర్క్. శ్రీనివాసరావు, ప్రొఫెసర్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఈ.సీ. ఈ, కేఎల్ విశ్వవిద్యాలయం వారు మాట్లాడుతూ కాంప్లిమెంటరీ మెటల్ అక్సైడ్ సెమీ కండక్టర్స్, మైక్రో ఎలక్ట్రో మెకానికల్ సిస్టం గురించి, వాటి ఉపయోగాల గురించి వివరించారు. డాక్టర్ పి.దీపక్ కుమార్ అమృత స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్, అమరావతి వారు మాట్లాడుతూ విద్యార్థులు తమ తమ రంగాలకు సంబంధించి వస్తున్న ఆవిష్కరణను తెలుసుకొని వాటిపై పట్టు సాధించాలని సూచించారు. ఈ.సీ.ఈ. విభాగాధిపతి డాక్టర్ ఎం.రంగారావు మాట్లాడుతూ వర్క్‌షాప్ నిర్వహించేందుకు ప్రోత్సహించిన కళాశాల మేనేజ్‌మెంట్, స్పాన్సర్షిప్ అందజేసిన డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీకి కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల కార్యదర్శి సి.ఏ చిట్టా అమర సుధీర్, ట్రెజరర్ కె.రాఘవయ్య, ప్రిన్సిపల్ డాక్టర్ జె.లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.పతాంజలి శాస్త్రి , డాక్టర్ విజయ్ దుర్గాప్రసాద్, ఈ.సీ ఈ. విభాగాధిపతి డాక్టర్ ఎం. రంగారావు, కన్వీనర్ డాక్టర్ పి. అశోక్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలనతో వర్కుషాపు ప్రారంభిస్తున్న పలువురు ప్రొఫెసర్లు, కళాశాల యాజమాన్యం

'చింతలపూడి' పూర్తి చేయించాలి



మంత్రితో మాట్లాడుతున్న సతారామయ్య, విజయబాబు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మైలవరం నియోజకవర్గ ఎంఎల్ఏ వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడిని మంగళవారం టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శులు జంపాల సీతారామయ్య, కె.విజయబాబులు కలిసి ఉమ్మడి కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల రైతులకు వర ప్రదాయిని అయిన చింతలపూడి ఎత్తి పోతల పథకం పూర్తి అయితే 9 నియోజకవర్గాల్లో 33 మండలలో 4లక్షల 80వేల ఎకరాలకు సాగు నీరు, కొన్ని ప్రాంతాలకు తాగు నీరు అందుతుందని, టీడీపీ హయాంలో 72 శాతం పనులు పూర్తయ్యాయని వైసిపి 5 ఏళ్ల పాలనలో చింతలపూడి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని వినతి పత్రంలో వివరించారు. పెండింగ్‌లో ఉన్న భూసేకరణ సమస్యను సత్వరమే పరిష్కరించి చింతలపూడి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు విడుదల చేయించి చింతలపూడి పూర్తికి కృషి చేయాలని రైతుల తరుపున వారు మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో మైలవరం ఎయిమ్ సి మాజీ చైర్మన్ ఉయ్యూరు వెంకట నరసింహారావు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన నీరిచ్చి ప్రజలను కాపాడండి

టాక్స్ పేయర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎంవి ఆంజనేయులు

ప్రజాశక్తి - విజయవాడ : స్వచ్ఛమైన నీటిని సరఫరా చేసి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని టాక్స్ పేయర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎంవి ఆంజనేయులు కోరారు. స్థానిక రెడ్ సర్కిల్ బెల్లపు శోభనాద్రి గ్రంథాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విజయవాడ నగరంలో ఇటీవల కలుషిత నీరు తాగి మొగల్రాజపురం, కండ్రిక ప్రాంతాల్లో 9 మంది వరకు మృతి చెందడమేగాక, వందల మంది డయేరియా బారిన పడిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు. అనేక ప్రాంతాల్లో నేటికీ ప్రజలు కలుషిత నీరు తాగాల్సి వస్తోందన్నారు. నగరంలోని అనేక ప్రాంతాల్లో నీటి పైపులు దశాబ్దాల క్రితం వేసినవని, అవి దెబ్బతిని మురికి నీటిని పీల్చుకొని కాలుష్యానికి కారణం అవుతున్నాయని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో పాత నీటి పైపులను తొలగించి వాటి స్థానంలో క్రొత్త పైపులను అమర్చాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ సరఫరా స్వచ్ఛమైన నీటిని సరఫరా చేయాలని కోరారు. అయితే నేటికీ కూడా విజయవాడ నగరంలో దాదాపు 50 శాతం మంది గృహావసరాలకు బోరు నీళ్లపై ఆధారపడుతున్నారన్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని నగర నీటి అవసరాల కోసం 5 టియంసీల వరద నీటిని నిల్వ చేసుకునేందుకు నదిపై చెక్ డ్యాం నిర్మించాలని కోరారు. నగరాని ప్రత్యేకంగా 5 టియంసి వరద నీటిని ఆపుకునే విధంగా ప్రకాశం బ్యారేజికి దిగువ భాగంలో కృష్ణా నదిపై చెక్‌డ్యాంను నిర్మించాలని కోరారు. ఈ మేరకు విజయవాడ మున్సిపల్ కమీషనర్‌కు టాక్స్‌పేయర్స్ అసోసియేషన్ వినతిపత్రం అందజేశామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, మున్సిపల్ శాఖ, జలవనరుల శాఖా మంత్రులకు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ శాఖ, జనవనరుల శాఖ ముఖ్య కార్యదర్శులకు, సి.డి.ఎం.ఏ కమీషనర్‌కు లేఖలు రాశామన్నారు. విజయవాడకు ప్రత్యేక నీటి వనరు అవసరం ఉందని అన్నారు. ఇప్పటికయినా అధికారులు స్పందించిన శుద్ధి చేసిన నీటిని నగర ప్రజలందరికీ అందించాలని, ఆమేరకు ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నగర అధ్యక్షులు వి.సాంబిరెడ్డి, నాయకులు రామరాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆంజనేయులు

శామ్‌సంగ్ మ్యూజిక్ ఫ్రేమ్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్, తన మ్యూజిక్ ఫ్రేమ్‌ను ఆవిష్కరించినట్లు షోరూమ్ ఇంఛార్జి కె.ఈశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. స్పీకర్ ఒక కళాఖండంలా కనిపిస్తుందని పేర్కొన్నారు. ఈ మ్యూజిక్ ఫ్రేమ్ డాల్బీ అట్మోస్, వైర్‌లెస్ మ్యూజిక్ స్ట్రీమింగ్ వంటి కొత్త ఫీచర్‌లతో కేవలం రూ.23,990 వద్ద లభిస్తుందన్నారు. స్టైలిష్ వైర్‌లెస్ స్పీకర్‌ను పిక్చర్ ఫ్రేమ్‌గా చేయడం ద్వారా మునుపెన్నడూ లేని విధంగా లివింగ్ రూమ్‌లో చక్కగా సరిపోతుందని తెలిపారు. నిజమైన ఫ్రేమ్‌లా శామ్‌సంగ్ మ్యూజిక్ ఫ్రేమ్, వినియోగదారులు వారి ఫొటోలను పెట్టుకునే గొప్ప అవకాశాన్ని కల్పిస్తుం దన్నారు. విలువైన జ్ఞాపకం లేదా కళాఖండం ఫ్రేమ్డ్ ఫొటోను చూస్తూ సంగీతాన్ని వినడం వినియోగదారుల అనుభవాలకు కొత్త స్థాయిలను జోడిస్తుందని తెలిపారు.

అన్న క్యాంటీన్ సందర్శన

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణంలో అన్న క్యాంటీన్ బిల్డింగ్‌ను మంగళవారం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సందర్శించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ తొలి అధికారిక పర్యటన అన్న క్యాంటీన్ బిల్డింగ్ పరిశీలనకు రావడం శుభపరిమాణమమన్నారు. నందిగామ అన్న క్యాంటీన్ బిల్డింగ్ 9 లక్షలతో మరమ్మత్తులు చేపడుతున్నామని తెలిపారు. పేదోడికి పట్టెడన్నం పెట్టాలన్నదే కూటమి లక్ష్యమన్నారు. కమిషనర్ హేమమాలిని, కౌన్సిలర్స్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మైన్స్ అండ్ జియాలజీ శాఖ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మైనింగ్ కార్యాలయంలో అవకతవకలు జరిగా యంటూ ఈ నెల 9న ఇబ్రహీంపట్నంలోని మైన్స్ అండ్ జియాలజీ శాఖ కార్యాలయం సీజ్ చేశారు. సీజ్ చేసిన కార్యాలయాన్ని జియాలజీ శాఖా మంత్రి ఆదేశాల మేరకు మంగళవారం నుంచి ప్రారంభించారు.

నర్సరీ ఓనర్లకు అవగాహన

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండల ఎంపిడిఒ ఆఫీస్‌లో షేడ్ నెట్ నర్సరీ ఓనర్స్‌కి అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. షేడ్ నెట్ నర్సరీ ఓనర్స్‌తో మాట్లాడుతూ నారు పెంచే ప్రతి నర్సరీ చుట్టూ ఇన్సెక్ట్ నెట్టు ఉండాలని కోరారు. ఇన్సెక్ట్ నెట్‌కి ఎటువంటి చిలువ లేకుండా ఉండాలని తెలిపారు. డబుల్ డోర్‌కి ఎటువంటి సందులు లేకుండా ఉండాలని తెలిపారు. షేర్ నెట్‌కు మూడు అడుగుల విస్తీర్ణం వరకు ఎటువంటి కలుపు లేకుండా చూసుకోవాలని కోరారు. నర్సరీకి సంబంధించిన ఏడు రిజిస్టర్లో పూర్తి వివరాలు నమోదు చేయాలని సూచించారు. నర్సరీ లైసెన్సు పొందిన ప్రింట్ నెంబర్ ప్రకారం కొనుగోలుదారుకు బిల్లులు అందజేయాలి నర్సరీ లోపల పసుపు రంగు జిగురు అట్టలు పెట్టాలని కోరారు. నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసి సరైన యాజమాన్య పద్ధతులు పాటించి నాణ్యమైన నారుని రైతులకు అందజేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఏడి అగ్రికల్చర్ శ్రీనివాస్ సీడ్ యాక్ట్ గురించి తెలియజేస్తూ లైసెన్స్ తీసుకోవాలని తెలిపారు. నందిగామ అగ్రికల్చర్ ఆఫీసర్ కాసిం, ఉద్యాన అధికారి ఎస్ నీలిమ, 3 మండలాల గ్రామ వ్యవసాయ ఉద్యాన సహాయకులు, నర్సరీ యజమానులు పాల్గొన్నారు.